దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 సంచిక : 56 ది.4-5-2024 విజయవాడ శనివారం పేజీలు : 8 వెల : రూ.3/-

# చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే: సీఎం జగన్

● లకలకా లకలకా అంటూ రక్తాన్ని పీల్చుతాడంటూ ఘాటు వ్యాఖ్యలు ● చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ఆగిపోతాయన్న సీఎం ● పెదకూరపాడు బహిరంగ సభలో మాట్లాడిన వైసీపీ అధినేత



**పెదకూరపాడు,మే 3 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికలు-2024 ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. "జరగబోతోంది కురుక్షేత్ర యుద్ధం. ఈ ఎన్నికల్లో కేవలం ఎమ్మెల్యేనో, ఎంపీనో ఎన్నుకునేందుకు మాత్రమే ఓటు వేయడం లేదు. మీరు వేసే ఓటు ఇంటింటి భవిష్యత్‌ను, పథకాల కొనసాగింపును నిర్ణయించబోతోంది. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్ని కొనసాగింపు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోవడమేనని ఆలోచించాలని ప్రతి ఒక్కర్నీ కోరుతున్నాను. చంద్రబాబు చరిత్ర చెబుతున్న సత్యం ఇదేనని గుర్తెరగాలని కోరుకుంటున్నాను. సాధ్యం కాని రీతిలో ఆయన ఇచ్చిన హామీల అర్థం ఇదేనని గుర్తించాలని అందరినీ కోరుతున్నాను" అని చంద్రబాబు నాయుడిపై విమర్శలు గుప్పించారు.

**చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే..** చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "చంద్రముఖిని నిద్రలేపితే మళ్లీ ఇంటింటికీ 'లకలకా లకలకా' అంటూ మీరు రక్తం తాగేందుకు వస్తుంది" అనే ఈ విషయాన్ని అందరూ గుర్తెరగాలని జగన్ అన్నారు. గతంలో జరిగిన విషయాలను గుర్తుచేసుకోవాలని అన్నారు. చంద్రబాబుని ఓడించడానికి, పేదలను గెలిపించడానికి మరోసారి విలువలు, విశ్వసనీయతకు ఓటు వేయాలని జగన్ అభ్యర్థించారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, కురాన్ లాంటిదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు సెంటర్ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరి శంకర్రావుని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## గుజరాత్ వాళ్లే మనుషులా... తెలంగాణ వాళ్లు కాదా?

# ప్రధాని మోదీపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

● గుజరాత్‌కు లక్షల కోట్లు తరలిస్తున్నారని ఆరోపణ ● బీఆర్ఎస్ చచ్చిన పాము... బీజేపీ అబద్ధాల పుట్ట అని విమర్శ ● దేశ అభివృద్ధికి పీవీ ఆర్థిక సంస్కరణలే కారణమని వ్యాఖ్య



**హైదరాబాద్,మే 3 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్ చచ్చిన పాము... బీజేపీ అబద్ధాల పుట్ట అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గుజరాత్‌కు ప్రధాని మోదీ లక్షల కోట్లు తరలిస్తున్నారని... అక్కడి వారే మనుషులా, తెలంగాణ వాళ్లు కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మపురి కాంగ్రెస్ జనజాతర సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఇందిరాగాంధీ, సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి రాహుల్ గాంధీ నామినేషన్ వేశారని... ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందన్నారు. పీవీ నరసింహారావు ప్రధానిగా చేసిన ఆర్థిక సంస్కరణలే దేశ అభివృద్ధికి కారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ టార్గెట్‌గా చెబుతున్న 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థకు పీవీ సంస్కరణలే పునాదులు అన్నారు. బీజేపీ నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని... తెలంగాణకు ఏం తెచ్చారో... ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆరోపించారు. సింగరేణిలో 50వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని... ఇది నల్ల బొగ్గు కాదు... నల్ల బంగారమన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంచిర్యాల కరకట్ట, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజురుకు కృషి చేస్తానన్నారు. పెద్దపల్లికి చాలా పెద్ద చరిత్ర ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పెద్దపల్లి అభివృద్ధి చెందలేదన్నారు. వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా బీజేపీ అబద్ధపు ప్రచారం చేస్తోందని విమర్శించారు. విభజన హామీలు ఒక్కటీ అమలు చేయలేదని మండిపడ్డారు. సింగరేణి మూతబడే పరిస్థితి ఉంటే కేంద్రంతో మాట్లాడి రూ.1000 కోట్లు మంజూరు చేయించిన ఘనత కేకేదే అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి శ్రీపాదరావు అని కొనియాడారు. కాంగ్రెస్ రిజర్వేషన్లు పెంచాలని చూస్తే బీజేపీ రద్దు చేయాలని చూస్తోందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే రిజర్వేషన్లు ఎక్కడకూ పోవన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తే మాత్రం రాజ్యాంగాన్ని మారుస్తుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు!!

● సింగరేణి సంస్థను ముంచేందుకు సిద్ధమైన కాంగ్రెస్ బిజెపి ● చోటే బాయ్, బడే బాయ్ తెలంగాణ ప్రజలకు చేస్తున్నది ఏమిటి ● పంటలు ఎండిపోతుంటే తమాషా చూస్తున్నారు ● కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే ● భాజాపాకు 200 సీట్లు కూడా రావు ● తెలంగాణలో 10 నుండి 12 సీట్లు గెలుస్తాం ● సంక్షేమం, అభివృద్ధి గులాబీ ప్రభుత్వంలోనే ● కెసిఆర్, మాజీ ముఖ్యమంత్రి



**పెద్దపల్లి/ గోదావరిఖని,మే 3 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి తీవ్రంగా దుయ్యబట్టారు మాజీ ముఖ్యమంత్రి, గులాబీ బాస్ కేసీఆర్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలో బస్సు యాత్ర రోడ్ షో నిర్వహించారు కేసీఆర్. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రచారానికి వచ్చిన కేసీఆర్ మాట్లాడుతూ...... రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. సింగరేణి సంస్థను ముంచేందుకు సిద్ధమైన కాంగ్రెస్, బిజెపిలకు ఓటు వేస్తే నట్టేట మునిగినట్లే అని అన్నారు. చోటే బాయ్, బడే బాయ్ తెలంగాణ ప్రజలకు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి గులాబీ ప్రభుత్వంలోనే పదేళ్లపాటు కొనసాగినదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఓట్లు దండుకోవడానికి కపట హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాయని విరుచుకుపడ్డారు. రైతన్నల పంట పొలాలు ఎండుతుంటే సాగునీరు అందించక కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలాన్ని బంద్ చేసి ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయక టాటా వేస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, భాజపాకు ఓట్లు.. సీట్లు కావాలి కానీ, ప్రజా సమస్యలు పట్టవని అన్నారు. కేంద్రంలో భాజపాకు 200 సీట్లు కూడా రావని చెప్పారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతోందని, లోక్ సభ ఎన్నికల్లో భారాసకు 12 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. "రాష్ట్ర ప్రయోజనాల కోసం తెగేదాక కొట్లాడతాం అని అన్నారు. భారాస హయాంలో అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని చూసుకున్నాం. ఎన్నికల్లో కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పుడు అడిగితే కస్సుమంటున్నారు. రూ.2500 ఇస్తామన్న కాంగ్రెస్ నేతల హామీ నెరవేరిందా? అని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రశ్నించే గొంతుకగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ రోడ్ షోలో జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించండి

● భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్



**వెలగపూడి,మే 3 (వార్తాప్రభ) :** అన్ని రాజకీయ పార్టీలను సమానంగా పరిగణిస్తూ నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను, ఎస్పీలను భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ ఆదేశించారు. ఈ నెల 13 న రాష్ట్రంలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, ఎన్నికల సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులతో న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో చేస్తున్న ఎన్నికల ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.

# డబ్బులు అకౌంట్లో వేస్తే వృద్ధులు తీసుకోగలుగుతారా?

● పెన్షన్ల కోసం బ్యాంకులు చుట్టూ తిప్పి అవస్థలు పెట్టారు ● సీఎస్ జవహర్ రెడ్డిని హెచ్చరిస్తున్నా..వృద్ధుల క్షోభ మీకు తగలక మానదు ● ప్రజలు ఏడిస్తే సైకో ముఖ్యమంత్రికి ఆనందంగా ఉంటోంది ● ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేస్తాం, మీ భూములు కాపాడతాం ● మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాం ● వెలిగొండను పూర్తి చేసి, పొదిలికి నీరు అందిస్తాం ● ఎర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డిని ఓడించండి ● ఎమ్మెల్యేగా నారాయణరెడ్డిని, ఎంపీగా మాగుంటను గెలిపించండి ● పొదిలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు



**మార్కాపురం/పొదిలి,మే 3 (వార్తాప్రభ) :** మార్కాపురం ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే గెలుపు మనదే అని మన గెలుపును ఎవ్వడూ ఆపలేడని, అన్ స్టాప బుల్ అని అర్థమవుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. పొదిలి గతంలో వేరే నియోజకవర్గంలో ఉండేది నేడు మార్కాపురం నియోజకవర్గంలోకి వచ్చింది. రానున్న ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు, చరిత్రను తిరగరాసేందుకు, సైకో నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు మార్కాపురం ప్రజలంతా సిద్ధమా? జగన్ రెడ్డి పాలనలో రాజకీయాలు చౌకబారుగా తయారయ్యాయి. మొన్నటి వరకు గిద్దలూరులో ఓ ఎమ్మెల్యే అప్రతిష్ట పాలవ్వడంతో అక్కడి ప్రజలు ఛీ కొట్టారు...మార్కాపురంలో ప్రస్తుత ఎమ్మెల్యేను ఇక్కడి ప్రజలు ఛీ కొట్టారు...దీంతో ఇక్కడి ఎమ్మెల్యేని తీసుకెళ్లి గిద్దలూరులో జగన్ రెడ్డి పడేశాడు. ఇక్కడి చెత్త...గిద్దలూరులో బంగారం అవుతుందా? రాష్ట్ర ప్రజలను జగన్ రెడ్డి కుండ మార్పిడి చేసి మోసం చేస్తున్నాడన్నారు.

**భాస్కర్ రెడ్డి ఎర్రచందనం స్మగ్లర్..** ఈ ప్రాంతానికి తిరుపతి నుండి ఎర్రచందనం స్మగ్లర్ ను జగన్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా తీసుకొచ్చాడు. ఎర్రచందనం స్మగ్లర్ భాస్కర్ రెడ్డి....ఇలాంటి వ్యక్తి ఇక్కడ గెలిస్తే మీ పరిస్థితి ఏమవుతుందో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓ సైకో...అహంకారి..విధ్వంసకారుడు...మంచి చేయడం తెలియని వ్యక్తి...అన్నీ నాశనం చేయడం మాత్రమే తెలుసు. జగన్ రెడ్డి దోపిడీ చేయడంలో దిట్ట..ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాలో జగన్ అండ్ కో సిద్ధహస్తులు. రాష్ట్ర ప్రజలను వేధిస్తే సీఎం కు నవ్వు వస్తోంది...మనం కష్టపడితే జగన్ రెడ్డికి ఆనందంగా ఉంటోంది. ఉద్యోగస్తులపై 1,500కేసులు పెట్టి వేధించిన వ్యక్తి సైకో ముఖ్యమంత్రి.

**పెన్షనర్ల ఉసురు చీఫ్ సెక్రటరీకి తప్పక తగులుతుంది..** పెన్షన్లు ఇవ్వడం జగన్ రెడ్డి కష్టంగా మారింది. పెన్షన్లు ప్రారంభించిన పార్టీ టీడీపీ. రూ.200పెన్షన్ ను రూ.2వేలకు పెంచిన పార్టీ టీడీపీ. రూ.2వేల నుండి రూ.3వేలకు పెంచడం జగన్ రెడ్డికి కష్టతరంగా మారింది. రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇస్తాం. తెలుగుదేశంపార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ. గత నెలలో 1.50లక్షల సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దే పెన్షన్ ఇచ్చే వెసులుబాటు ఉన్నా...సైకో జగన్ పెన్షన్ తీసుకునే పేదవారిని, వృద్ధులను రోడ్డు మీదకు తెచ్చి పొట్టనపెట్టుకున్నాడు. ఈనెలలో అయినా పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి అందించాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కుదరదు అన్ని ఎన్నికల అధికారికి లేఖ రాశాడు. ఈనెలలో పెన్షన్లను బ్యాంకు ఖాతాల్లో వేసి వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. అకౌంట్లో డబ్బులు వేస్తే వృద్ధులు తీసుకోగలరా? పెన్షన్ల కోసం వృద్ధులను బ్యాంకులు చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. పెన్షనర్లకు పెద్ద కొడుకుగా ఉంటా...ప్రతి నెల 1వ తారీఖునే ఇంటి వద్దే పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాను. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి పేదవారి ఉసురు తగులుతుందని గుర్తించాలి.

**జగన్ రెడ్డి సానుభూతికోసం డ్రామాలాడుతున్నాడు..** ముఖ్యమంత్రి ఎప్పుడూ సానుభూతి కోసం వెంపర్లాడుతూ ఉంటాడు. 2014లో తండ్రి చనిపోయాడని ఓట్లు అడిగాడు...2019లో బాబాయ్ చనిపోయాడని చెప్పి ఓట్లు వేయించుకున్నాడు...అదేవిధంగా కోడి కత్తి డ్రామా ఆడాడు...2024 ఎన్నికలు దగ్గరకు వచ్చే సరికి కంటికి కనిపించని గులకరాయితో డ్రామాలాడాడు. రాష్ట్ర ప్రజలంతా ఆలోచించాలి...డ్రామాలాడే దోపిడీదారు కావాలా? సమస్యలను పరిష్కరించే పాలన కావాలా?

**వెలిగొండ పూర్తిచేసి మార్కాపురం, పొదిలి ప్రాంతాలను ఆదుకుంటాం..** మార్కాపురం నియోజకవర్గంలో సాగునీరు లేదు, త్రాగునీరు లేదు, బోరు పడే పరిస్థితి లేదు, ఉపాధి పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు. ఈ ప్రాంతంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రత్యేకంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

# వంద రోజుల్లో గంజాయి మాఫియాపై ఉక్కుపాదం

● ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం ● జగన్ పచ్చి అబద్ధాల కోరు ● మద్యపానాన్ని నిషేధించాకే ఓటు అడుగుతానన్నావ్... ఆ మాట ఏమైంది..? ● ప్రకటనల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచి చేయడంలో లేదు ● ప్రకృతి సంపద కొల్లగొట్టి వైసీపీ నాయకులు కోట్లు దోచుకున్నారు ● నాడు-నేడు అంటూ గొప్పలు..ఐదేళ్లలో 7,300 స్కూల్స్ మూత ● కైకలూరును స్మార్ట్ మున్సిపాలిటీగా మారుస్తాం ● జర్నలిస్టులను సైతం వైసీపీ ప్రభుత్వం వేధించింది ● కైకలూరు వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్

**కైకలూరు,మే 3 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్ధించాలి. జగన్ మాత్రం వార్నింగ్ ఇస్తున్నట్లు చూపుడు వేలు చూపిస్తూ సిద్ధం..సిద్ధం అంటూ పెద్ద పెద్ద పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా వేయించాడు. ఆ పోస్టర్లలో జగన్ హావభావాలు చూస్తే వైసీపీకి ఓటు వేయకపోతే చంపేస్తాం, నీ భూములు కబ్జా చేస్తాం. సంక్షేమ పథకాలు తొలగిస్తామని హెచ్చరించినట్లు ఉందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చూపుడు వేలు చూపిస్తూ జగన్ మనకు వార్నింగ్ ఇస్తే మనం కూడా ఓటు అనే ఆయుధంతో ఆయన అవినీతి కోటలు బద్ధలు కొడదామని అన్నారు. శుక్రవారం కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, ఏలూరు లోక్ సభ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దేశంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరు అని చిన్నప్పుడు మనం పాఠాల్లో చదువుకున్నాం. అంతటి విశిష్టమైన కొల్లేరు సరస్సు నేడు కాలుష్య కాసారంగా మారిపోయింది. ఒకప్పుడు విదేశీ పక్షులకు విడిదిగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు నిర్జీవంగా మారిపోయింది. సగటు మనిషి కోరుకునేది సొంత ఇళ్లు, మంచి ఆరోగ్యం, కలుషితం కాని నీరు. ఇవేవి లేనప్పుడు ఉపయోగం ఉండదు. ఈ రోజు మన భూగర్భజలాలు చాలా వరకు కలుషితం అయిపోయాయి. తాగటానికి పనికి రాకుండా పోయాయి. మనం ఎంత సంపాదించి ఏం లాభం.



**ఎమ్మెల్యేకీ, ఆయన కొడుక్కి ఎందుకు భయపడాలి..?** స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నియంత పాలన సాగిస్తున్నాడు. సహజ వనరులైన ఇసుక, మట్టి కొల్లగొడుతున్నాడు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కొడుకు రైతులను బెదిరించి దాదాపు 50 ఎకరాలు కబ్జా చేశాడు. ఎమ్మెల్యే, ఆయన కొడుకు అంటే ఎందుకంత భయపడుతున్నారు? వాళ్లు ఏమైనా పై నుంచి దిగొచ్చారా..? కైకలూరు ఏమైనా వాళ్ల సొంతమా..? సమాజం భయం గుప్పెట్లో ఉండిపోయింది. నేను వస్తే ఎండను సైతం లెక్క చేయకుండా ఇంత మంది యువత రోడ్లు మీదకు వచ్చారు. అలాగే నేను లేనప్పుడు కూడా అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి. నేను కైకలూరు నుంచి ఒకటే చెబుతున్నాను. ఏ ఎమ్మెల్యే అయినా ప్రజలను ఇబ్బంది పెడితే వారి అవినీతి కోటలు బద్ధలు కొడతాం.

## పేరు మార్పు

రాజులపాటి నాగేశ్వరమ్మW/O రాజులపాటి వెంకటేశ్వరరావు,
7-114, చిన్నాపురం, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.
మురాల నాగేశ్వరమ్మ అనే నాకు రాజులపాటి వెంకటేశ్వరరావుతో వివాహం తర్వాత నాపేరు రాజులపాటి నాగేశ్వరమ్మగా మారింది. నా ఆధార్ కార్డులో రాజులపాటి నాగేశ్వరమ్మగా కూడా నమోదయ్యింది. రాజులపాటి నాగేశ్వరమ్మ అయినా మురాల నాగేశ్వరమ్మ అయినా నేనే అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను రాజులపాటి నాగేశ్వరమ్మ గా పిలవాలని తెలియజేస్తున్నాను.
ఇట్లు.,
రాజులపాటి నాగేశ్వరమ్మW/O రాజులపాటి వెంకటేశ్వరరావు,
7-114, చిన్నాపురం, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.

## కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గరల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..

2 MLT :
P. Sravanthi - 881
V. Santhosh - 859
P. Swaroopa - 835

2 MPHW :
G. Holy Rani - 932
G. Reshma - 931
B. Neelima - 921
Annapurna - 917

1 MLT :
P. Jyostna Nagadevi - 465
M. Anuswetha - 450
G. Swapna - 443

1 MPHW :
G. Neha - 449
B. Anjali Deepika - 418
Sk. Karishma - 413
V. Sukanya - 411

బి.బాలాజీ M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన B.Sc., computer
ప్రిన్సిపాల్
బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ ను గెలిపించుకుందాం..

● వైయస్సార్ నాయకులు కే.ఆర్ లక్ష్మీ కాంత్ రెడ్డి..



**నందవరం,మే 3 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో, నందవరం మండలంలో, కనకవీడు గ్రామంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా మరియు ఎమ్మెల్యే గా బుట్ట రేణుకను గెలిపించుకుందామని, ప్రజల ముందుకు మేము సిద్ధమని గ్రామ వైయస్సార్ నాయకులు కే.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో ప్రతి ఇంటికి వెళ్లి మేము చేసే సంక్షేమ పథకాలు ప్రజలకి అందుతున్నావా లేదని వాళ్ళని అడిగి తెలుసుకున్నారు. ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ మన జగనన్నను సీఎం చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి బుట్ట రేణుకను గెలిపించుకుందామని కేఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నాయకులు శివన్న, గ్రామ సర్పంచ్ మద్దేశ్వరి వెంకట రాముడు, మాజీ సర్పంచ్ స్వామి దాసు మత్తయ్య, బడెప్ప సత్యరాజు, మాజీ ఎంపీటీసీ తిక్కన్న, ఆనందు, పెద్ద ఈరన్న, సరాయి ఈరన్న, నరసింహులు, వడ్ల చంద్రశేఖర్, ఎంపీటీసీ హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో ల్యాండ్ టైటిల్ యాక్టు జీవోను రద్దు చేస్తాం:కొండబాబు



**కాకినాడ,మే 3 (వార్తాప్రభ) :** ప్రజల ఆస్తులు దోచుకోవడానికి వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రేపు రాబోయే తెలుగుదేశం ,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వంలో రద్దు చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కొండబాబు బార్ అసోసియేషన్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి ఓటును అభ్యర్థించారు. బార్ అసోసియేషన్ సభ్యులు ప్రజల ఆస్తులకు విఘాతం కలిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రద్దుకు సహకరించవలసిందిగా కొండబాబు కోరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించవలసింది పోయి ప్రజల ఆస్తులను దోచుకోవడానికి వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను తీసుకు వచ్చిందని, రేపు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ల్యాండ్ టైటల్ యాక్టు ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు కొటికలపూడి శ్రీనివాస్,జవహర్ అలీ,కాకర వెంకటేశ్వరరావు, బొగ్గవరపు గోకుల కృష్ణ, దండుప్రోలు నాగబాబు,చెక్కా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన సామాజిక బాధ్యతే జర్నలిజం...

● పట్టణ రూరల్ సిఐ లు మధుసూదన్‌రావు, మోహన్ రెడ్డి ● ఎపిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...



**ఎమ్మిగనూరు, మే 3 (వార్తాప్రభ) :** ప్రజలు సమస్యలకు గురి అయినప్పుడు తమ పత్రికలు, చానళ్ల ద్వారా వార్తల రూపంలో వారి ప్రజాస్వామిక హక్కులను కాపాడే విలువలతో కూడిన సామాజిక బాధ్యతే జర్నలిజం అని ఎమ్మిగనూరు అర్బన్ సిఐ మధుసూదన్ రావు, రూరల్ సర్కిల్ సీఐ మోహన్ రెడ్డి అన్నారు. మే మూడవ తేదీన జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఎమ్మిగనూరు తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు లోని అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రం ప్రారంభించారు. ముందుగా జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిజం కేవలం వృత్తి మాత్రమే కాదని ప్రజలు సామాన్యుల సమస్యలను వార్తల రూపంలో ప్రతిబింబించే సామాజిక బాధ్యత అని అన్నారు.జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సామాజిక స్పృహతో ఎండలు ఉధృతంగా ఉన్న ప్రస్తుత సమయంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షుడు షబ్బీర్, గౌరవాధ్యక్షుడు దేవేంద్ర మూర్తి, తాలూకా ఉపాధ్యక్షులు వై.వెంకటేష్, దండు ఖాజా, సీనియర్ పాత్రికేయులు రంగయ్య, ఖలీల్, వీరేష్, ఆచారి, గోవిందు, ఇలియాస్ ఖాదర్ బేగ్, ట్రెజరరీ గజేంద్ర యాదవ్, కె రాజు మునీర్,వై మురళి,తెలుగు సురేంద్ర, తిమ్మారెడ్డి, గఫూర్, విద్యార్థిసంఘాల నాయకులు శేఖర్, షాహిద్, అఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

# అవుటుపల్లి బ్రదర్ జోసెఫ్ తంబి చర్చ కి టీ డీ పీ కుటమిలు గెలుపు కోసం కాలినడక ప్రయాణం



**హనుమాన్ జంక్షన్,మే 3 (వార్తాప్రభ) :** తెలుగుదేశం – జనసేనా – బీజేపీ కుటమి ఎన్నికల లో గెలవాలని కోరుతూ రేమల్లె తెలుగుయువత ఆధ్వర్యం లో అవుటుపల్లి బ్రదర్ జోసెఫ్ తంబి చర్చ కి రేమల్లె గాంధీ బొమ్మ సెంటర్ నుండి కాలి నడకన బయలుదేరారు... తొమ్మాండ్రు మహేష్,పొలిమెట్ల నవీన్,సోడిమెళ్ళ శేషు , రాహుల్ , రాజేష్ ,తొమ్మండ్రు లోకేష్, భూషణం,అర్జున్,అపికట్ల సుకుమార్, యాలమర్తి ప్రవీణ్, పాదయాత్ర గా బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వర రావు, జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు యనమదల శ్రీనివాసరావు, గుడివాడ విజయ ఆనంద్, ఉప సర్పంచ్ యనమదల సుదర్శన రావు, తెలుగుదేశం నాయకులు వడ్లపట్ల శివరామకృష్ణ, కలపాల సూర్యనారాయణ(పింకు), యనమదల సుధాకర్ రావు,వల్లమూడి జానకి రామమూర్తి, తిరువీదుల మరియదాసు,పోలిమెట్ల రంగారావు,కలపాల ప్రభాకర్ రావు(కోటయ),కొల్లూరు చంద్రకాంత్, యమండ కిరణ్ , ఈ కార్యక్రమం లో పాల్గొనారు.

# దేశ ప్రజలకి రక్షణ కోసమే ఇండియా పొత్తు

● బీజేపీ హయాంలో రాజ్యాంగ వ్యవస్థలకు తూట్లు ● ఇండియా కూటమి నేతలు వెల్లడి



**కాకినాడ, మే 3 (వార్తాప్రభ) :** దేశ ప్రజల రక్షణ కోసమే ఇండియా పేరుతో వివిధ రాజకీయ పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ఈ పొత్తు భారతదేశ రాజ్యాంగ రక్షణ కోసమే అని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ నేతలు చెప్పారు. అలాగే గడిచిన 10 ఏళ్లలో అన్ని స్వతంత్ర వ్యవస్థల విధానాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తూట్ల పొడుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడలోని ఓ హొటల్లో ఇండియా కూటమిని గెలిపించాలని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ పార్టీలతో కూడిన ఇండియా కూటమి నేతలు కోరారు. శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ పార్టీలకు చెందిన నేతలు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యుడు వి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్షాలను కక్ష సాధించే రీతిలో కేంద్రంలోని బీజేపీ పాలన సాగిస్తోందన్నారు. రైతులకు, మహిళలకు తీరం ద్రోహం చేస్తుందన్నారు. రైతులకు సంబంధించి మూడు నల్ల చట్టాలను పార్లమెంట్లో ఆమోద నిమిత్తం బీజేపీ తీసుకువస్తే దాన్ని ప్రశ్నించిన పాపానికి తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీని సస్పెండ్ చేశారన్నారు. దేశంలో అవినీతి పెచ్చు మీరి పోయిందని బ్యాంకులను మోసం చేసిన వారిని బీజేపీలోకి ఆహ్వానిస్తుందన్నారు. బీజేపీ పెద్దల గురించి పోరాడుతుంటే కాంగ్రెస్ మాత్రం పేదల అభివృద్ధి గురించి పనిచేస్తుందన్నారు. 10 లక్షల కోట్ల రూపాయల రుణాలను ఆదాని, అంబానీల కోసం మాఫీ చేశారన్నారు. బీజేపీ, మోడీ ప్రభుత్వం సంపన్నుల కోసం పనిచేస్తున్నారని తద్వారా దేశ రక్షణకు నామం పెడుతున్నారన్నారు. ముస్లిం రిజర్వేషన్లపై మతతత్వ బిజెపి నేతలు తెలంగాణలో ఒకలా, ఆంధ్రలో మరోలా మాట్లాడుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ ప్రభుత్వం ఉందని ప్రస్తుతం ముస్లింల రిజర్వేషన్ ఎత్తేందుకు దాదాపు ప్రయత్నం చేయగా గిరిజన, దళిత రిజర్వేషన్లను కూడా ఎత్తివేసే అవకాశం లేకపోలేదంటూ హనుమంతరావు చెప్పుకొచ్చారు. కోర్టులను వారు ఆధీనంలో పనిచేసేలా ఫాసిస్ట్ బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను ఇంతవరకు అన్ని రంగాల్లో అంట కాగిన వైసీపీని కూడా ఓడించాలని హనుమంతరావు పిలుపునిచ్చారు. సుస్థిరమైన పాలన కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు వస్తుందని ఆయన చెప్పారు. కాకినాడ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎంఎం పల్లంరాజు మాట్లాడుతూ దేశ రక్షణకు ఇండియా కూటమిలోని పార్టీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ను తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేశారని, అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్ట్ చేసేందుకు మతతత్వ బీజేపీ ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో అధిక ధరలు తో ప్రజల సదమవుతున్నారని ఉద్యోగాలు లేక నిరుద్యోగ భారతంగా బీజేపీ హయాంలో దేశం తయారయిందని హనుమంతరావు చెప్పారు. ఇండియా కూటమికి చెందిన అభ్యర్థులను వారంతా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దువ్వ శేషబాబ్జి, ఎం రాజశేఖర్, సిపిఐ నాయకులు కే బోడకొండ, ఆప్ నాయకులు నరాల శివ, కృష్ణమోహన్, వరదరాజులు, కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి రాంబాబు, పైడా రామ్ కుమార్, మట్టా ప్రసాద్, డీ గాంధీ రాజు, కాకినాడ సిటీ కాంగ్రెస్ అభ్యర్థి చెక్కా నూకరాజు, కాకినాడ రూరల్ అభ్యర్థిని పిల్లి సత్యలక్ష్మి, లలిత, తాళ్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ.. దళిత వాడల్లో దూసుకుపోతున్న యార్లగడ్డ ఎన్నికల ప్రచారం

● అడుగు అడుగునా హారతులతో హోరెత్తిన మహిళా జన సంద్రోహం





**గన్నవరం, మే 3 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకర్గం బల్లిపర్రు.. తెంపల్లి.గ్రామాలలో గన్నవరం తెలుగుదేశం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఏపీలో అమలు చేస్తూ జగన్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం రద్దు చేయడమే కాకుండా జగన్ విదేశీ విద్యగా పేరు మార్చుకోవడం ఎంతో శోచనీయమని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో సీట్లను రద్దు చేశాడని, అమ్మ ఒడి సాకుతో ఫీజు రీఎంబర్స్మెంట్ పథకం రద్దు చేశాడని, దళితులందరికీ తీరని ద్రోహం చేశాడని అన్నారు. గన్నవరం మాజీ శాసన సభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెంపల్లి గ్రామములో మాట్లాడుతూ ప్రతి మీటింగులో నా బీసీ .ఎస్సీలు, నా ఎస్టీలు అని చెప్తున్న జగన్ మాట నమ్మి మరొక్కసారి అవకాశం ఇస్తే దళితుల గొయ్యి దళితులే తవ్వుకున్నట్లేనన్నారు. బల్లిపర్రు గ్రామములో ఎన్నికల ప్రచారంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకూరు మధు మాట్లాడుతూదళితులు నా మేనమామలు అని చెప్పి దళితుల ఓట్లతో గద్దెనెక్కి, మేలు చేయకపోగా దళితులను నిలువునా జగన్ మోసం చేశాడని, దళితులకు మొత్తంగా 27 సంక్షేమ పథకాలు రద్దుచేసి, దళితుల పట్ల తనకున్న కపట ప్రేమను బయట పెట్టుకున్నాడన్నారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ రెడ్డి చూస్తున్నాడని దళితులందరూ ఇది గమనించాలని,ఇలాంటి మోసకారికి జరగబోయే ఎన్నికల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ఇచ్చిన ఓటు అనే వజ్రాయుధంతో బుద్ధి చెప్పాలని దళితులకు నిమ్మకురి మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సర్నాల బాలాజీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహిళలు కార్యకర్తలు మహిళలు భారీగా ప్రచారంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సహాయమాత దేవాలయం స్వర్ణోత్సవాలు





**మైలవరం,మే 3 (వార్తాప్రభ) :** స్థానిక శాంతినగర్ ఆర్ సి ఏం చర్చి ప్రాంగణంలో శుక్రవారం క్రైస్తవుల సహాయ మాత దేవాలయం 50 వసంతాల(గోల్డెన్ జూబిలీ)స్వర్ణోత్సవా లు ఘనంగా ప్రారంభమయ్యాయి.మూడు రోజులపాటు జరిగే ఆర్ సి యం విచారణ దేవాలయ ప్రతిష్ఠోత్సవ మహోత్సవాలలో మొదటి రోజు చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదిక పై సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక స్వస్థత ఆరాధన –దివ్య బలిపూజ నిర్వహించారు.అతిథి గురువుగా విచ్చేసిన రెవ.ఫా.బి.జాన్ పీటర్ ప్రసంగిస్తూ ఈ 50 సంవత్సరాలు మైలవరం విచారణ ను పరిశుద్ధ కన్య మరియ–వర ప్రసాదాలమాతగా వెలసి– అవసరంలో ఉండి వేడిన వారికి తన కుమారుడైన ఏసు క్రీస్తు ప్రభుపు ద్వారా అనేక వరాలు వసగుతుందని తెలిపారు తల్లి మధ్యస్థ ప్రార్థన సహాయం ఎల్లప్పు డూ ఉంటుందని ప్రబోధించారు. విచారణ కర్తలు రెవ.ఫా.అనిల్ ఫ్రాన్సిస్ ప్రసంగిస్తూఈ రోజు ఈ కార్యక్రమనికి భీమవరప్పాడు,కోడూరు,చిన నందిగామ, పెద్ద గణపవరం,చిన్న గణపవరం, చంద్రాల,వెల్వడం, కుంటముక్కల, చెవుటూరు గ్రామాల నుంచి క్రైస్తవ భక్తులు హాజరయ్యారని తెలిపారు.అలాగే పూజానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయ న్నారు.మొదటి రోజు జరిగిన స్వస్థత ఆరాధన–దివ్య బలిపూజ కు విచ్చేసిన సుమారు 500 మంది భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశామని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్ ఉపాధ్యాయ, ఉపదేశకులు, స్వర్ణోత్సవాల ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# కూటమికి పట్టం కట్టండి: పంతం నానాజీ

● పెనుగుదురులో జన ప్రభంజనం





**కాకినాడ రూరల్,మే 3 (వార్తాప్రభ) :** జనసేన, తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా విజయం వైపు దూసుకెళ్దామని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు నానాజీ అన్నారు. కాకినాడ రూరల్ కరప మండలం పెనుగుదురు గ్రామంలో రెడ్డిపల్లి భాస్కర్, రెడ్డిపల్లి నారాయణరావు సంయుక్త ఆధ్వర్యంలో జనసేన ,టిడిపి, బిజెపి ఉమ్మడి కూటమి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ ఐదేళ్ల రాక్షస పాలనకు ప్రజలంతా విసిగిత్తిపోయారని,ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అంటూ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. జనసేన, టిడిపి, బిజెపి కూటమి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఒక ఉప్పెనలా ఉందని, అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.కాకినాడ రూరల్ లో టిడిపి బలంతోనే విజయం సాధ్యమని,సహకరిస్తున్న టిడిపి నేతలు అందరికి రుణపడి ఉంటానన్నారు. ఐదు ఏళ్ల పడిన కష్టం తీరాలంటే ఈ పది రోజులు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా జనసేన పార్టీ గెలుపు కోసం పనిచేయాలని తెలిపారు.కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు 6 నెంబర్ గల గాజు గ్లాసుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. అనంతరం కూటమి అభ్యర్థి ఎంపీ ఉదయ్ శ్రీనివాసు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని అతిపెద్ద నియోజకవర్గమైన కాకినాడ రూరల్ కేంద్ర నిధులతో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కూటమి ప్రభుత్వం రూరల్ లో ఐక్యంగా పనిచేస్తుందన్నారు.ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాసుకు 9వ నెంబరు గాజు గ్లాసుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా ఆయన ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రెండు ఇంజిన్ల గల ప్రభుత్వమని, అభివృద్ధి, సంక్షేమం తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమన్నారు. రూరల్ టిడిపి కో–ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబును,రూరల్ లో కూటమి అభ్యర్థి పంతం నానాజీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఏ ఉద్దేశంతో రాష్ట్రంలో పొత్తును ఏర్పాటు చేశారో అందరికీ తెలుసని, దానిని గమనించి ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పడాలని కోరారు.తెలుగు దేశం పార్టీ రూరల్ ఎలక్షన్ కో–ఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారని, ఐక్యతతో అత్యధిక మెజారిటీ సాధించాలని పిలుపునిచ్చారు. కోకో– ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి మాట్లాడుతూ కాకినాడ రూరల్ లో 40 వేల మెజారిటీతో కూటమి అభ్యర్థి పంతం నానాజీ గెలవబోతున్నారని, ప్రతి కార్యకర్త మరింత కృషి చేయాలని తెలిపారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, పంతం నానాజీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బిజెపి కాకినాడ పార్లమెంట్ సభ్యుడు రంబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో చంద్రబాబు,రూరల్ పంతం నానాజీ గెలుపు సునయాసమని, రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి,బిజెపి నాయకులు,కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.

# జనసేనలో చేరికలు..



**కాకినాడ,మే 3 (వార్తాప్రభ) :** తమ్మవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గొల్లపల్లి సుబ్రమణ్యం తన అనుచరులు 20 మందితో కూటమి అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలోనికి చేరారు. గ్రామ వార్డు నెంబర్ గా ఉండి, వైసిపి పాలనలో గ్రామానికి ఏమేలు చేయలేకపోయామని, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నమ్మి జనసేన పార్టీలోకి రావడం జరిగిందని గొల్లపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు.అలాగే నేమాం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రేవు రాజు తన అనుచరులు 15 మందితో కూటమి అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలోనికి చేరారు. గ్రామ 12వ వార్డు నెంబర్ గా ఉండి, వైసిపి పాలనలో గ్రామానికి ఏమేలు చేయలేకపోయామని, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని జనసేన పార్టీలోకి రావడం జరిగిందనన్నారు.

# పదో తరగతిలో మండల టాపర్ నవీన్ రెడ్డికి సన్మానం



**గంపలగూడెం,మే 3 (వార్తాప్రభ) :** గంపలగూడెం మండలం పెనుగొలను లో శుక్రవారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో 584 మార్కులు సాధించి ప్రథమ స్థానం వచ్చిన సత్యాలపాడు గ్రామ విద్యార్థి వెన్నపూస నవీన్ రెడ్డి కు ఘనంగా సత్కరించారు. సాయిబాబా కమిటీ సభ్యులు నవీన్ రెడ్డికి ప్రోత్సాహక నగదు, జ్ఞాపిక అందజేసి శాలువ కప్పి సత్కరించారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మహమ్మద్ గాలి షహీద్ ,తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఉప్పాల రాము సోదరి ఎన్నికల ప్రచారం



**పెడన,మే 3 (వార్తాప్రభ) :** వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము సోదరి అనురాధ గురువారం సాయంత్రం నందిగామ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మరీ ఓట్లు అభ్యర్థించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కలిగే ప్రయోజనాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూడూరు సర్పంచి కాగిత విజయలక్ష్మి పామర్తి సుబ్రహ్మణ్యం యర్రంశెట్టి మహా లక్ష్మయ్య బొడ్డు గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# కన్నబాబు సమక్షంలో చేరికలు



**కాకినాడ రూరల్,మే 3 (వార్తాప్రభ) :** వైఎస్సార్సీపీ జిల్లా క్యాంపు కార్యాలయం నందు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో, కరప మండలం, వేళంగి గ్రామం వైసీపీ నాయకులు ముదుగు కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు చిట్టూరి అప్పన్న, సోమబత్తుల ప్రసాద్, చిన్నం శేఖర్,ఎర్ర సతీష్, నిర్మలరావు, కాంతారావు,కురం వీర్రాజు,దాట్ల దుర్గాప్రసాద్, ఆలపాటి రాజకుమార్, కేదాసి రమణ, ఉడ నరేష్, మారెళ్ళ సత్తిబాబు తదితరులు సుమారు 30 మంది వైఎస్సార్సీపీలో చేరారు.

# చైతన్య ఆర్థోకేర్ ఉచిత వైద్య శిబిరం




**విస్సన్నపేట,మే 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదుట వరల్డ్ ఆస్తమా డే సందర్భంగా ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని డాక్టర్ ఎం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చైతన్య ఆర్థో కేర్ అధినేత డాక్టర్ నెక్కలపు చైతన్య మీడియా సమావేశంలో తెలిపారు. ఏడవ తేదీన ఉదయం నిర్వహించబడే ఈ క్యాంపులో ఆస్తమా న్యూమోథోరాక్స్ సి ఓ పి డి ఎస్ ఓ బి అలెర్జీలు న్యూమోనియా ఊపిరి తిత్తుల క్యాన్సర్ తదితరాలపై ఉచిత కన్సల్టేషన్ ,ల్యాబ్ పరీక్షలకు 20% డిస్కౌంట్ తోనూ, ఉచిత ఊపిరితిత్తుల పరీక్ష లు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల పరిశీలన

● జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



**తొర్రూర్ మే 3(వార్తా ప్రభ)**జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలైన జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గదులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛ వాతావరణంలో ప్రజాస్వామ్యబద్ధంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది ఒక వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు, ప్రజలు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, సబ్ ఇన్స్పెక్టర్లు కూచిపూడి జగదీష్ పిల్లల రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ మోడీ రావాలి ఇక్కడ శ్రీనివాసన్న గెలవాలి!!

● మోడీ పాలనలో "నెంబర్ వన్"గా అన్ని రంగాలు ● ప్రాంతం ఏదైనా... వికసించాల్సింది కమలమే ● యాది పెట్టుకోండి బిజెపితోనే ప్రతి ఒక్కరికి భరోసా ● కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 3 (వార్తాప్రభ ప్రతినిధి)** మోడీ పాలనలో భారతదేశంలో "నెంబర్ వన్"గా అన్ని రంగాలు ముందుకు సాగుతున్నాయి అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం ఎన్టిపిసి ప్రాంతంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా ఓటర్లతో సంధ్యారాణి మాట్లాడుతూ.....మోదీ పది సంవత్సరాల పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్టు వివరించారు. దేశం అభివృద్ధి చెందాలంటే కుటుంబ పాలనకు స్వస్తి పలకాలనే నరేంద్ర మోదీ నిర్ణయం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. అక్కడ మోడీ రావాలి ఇక్కడ శ్రీనివాసన్న గెలవాలి అని అన్నారు. యాది పెట్టుకోండి బిజెపితోనే ప్రతి ఒక్కరికి భరోసా ఉంటుంది అని అన్నారు. ప్రచారంలో సంధ్యారాణితో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈవీఎంల భద్రతకు పటిష్ట బందోబస్త్!!

● స్ట్రాంగ్ రూమ్స్ వద్ద త్రీ లేయర్ హై సెక్యూరిటీ

● ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషన్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి :మే 3 (వార్తాప్రభ ప్రతినిధి)** ఈవీఎంల భద్రతకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు అలాగే స్ట్రాంగ్ రూమ్స్ వద్ద త్రీ లేయర్ హై సెక్యూరిటీ వ్యవస్థ పటిష్టం చేసినట్లు తెలిపారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శుక్రవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లతో కలిసి పరిశీలించారు. ఎన్నికల అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద భద్రత దృష్ట్యా బారికేడ్లు, సీసీ కెమెరాలు, అభ్యర్థులు- ఏజెంట్ల ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు తదితర విషయాలపై చర్యలు పూర్తి చేయబడినట్లు పేర్కొన్నారు సిపి. అలాగే కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్స్, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, డ్రింకింగ్ వాటర్, ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


**IN THE COURT OF PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**

O.S. 1942/2022

BETWEEN :-

STATE BANK OF INDIA, Gurunanak Nagar Branch, Vijayawada. ... Plaintiff

AND

Gunupudi Satish Kumar, Son of GVS Prakash Rao, D.No. 220, Masid Street, Kandrika, Payakapuram, Vijayawada-15. ... Defendant

Defendants take Suit summons in the above Suit filed against You, by the Bank for realization of the Suit Amount of Rs. 93,912/- under the Loan Account No. 38440045267 and the said Suit stands posted to 10-05-2024 for your appearance. Appear before the Hon'ble Court on that Day at 10-30 A.M., Personally or through an Advocate. Else next step follows.

(By Order)

**T.V.N.VASUDEVA RAO**

Advocate for Plaintiff

Gudivadavari Street,

Vijayawada-1.

3-5-2024


# పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా

**నారాయణపేట మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూజిల్లాలో ఎన్నికల నియమావళిని, జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సోషల్ మీడియా సైట్ల పై ప్రత్యేక నిఘా ఉంచాం, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలి ఎస్పీ తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కావున సోషల్ మీడియాలో ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి, కొన్ని వర్గాలను, కులాల పై అనుచిత వ్యాఖ్యలు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, %ఇ% ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాఖ్యలు, అనుచిత పోస్టింగ్ లు పెడితే అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.


**మహారాజశ్రీ గౌరవ 12వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో**

I.A. No. 112/2024 In O.S. No. 277/2014

Between :-

పిళ్ళా గోపాలకృష్ణ పాత్రుడు ... పిటీషనర్/వాది

మరియు

దాసిన నారాయణరావు .... రెస్పాండెంట్/ప్రతివాది

టు :

**1. (రెస్పాండెంట్/ప్రతివాది నెం. 6)** :

దాసిన వెంకటేష్, తండ్రి : లేటు నారాయణరావు, హిందువు, వయస్సు : 35 సం.లు, డోర్ నెం. 9-3-57రు, వేణుగోపాల స్వామి గుడి ఎదురు, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.

**2. (రెస్పాండెంట్/ప్రతివాది నెం. 7)** :

దుర్గా రాణి, తండ్రి : లేటు నారాయణరావు, హిందువు, వయస్సు : 32 సం.లు, డోర్ నెం. 9-3-57రు, వేణుగోపాల స్వామి గుడి ఎదురు, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్/వాది మిమ్ములను ప్రతివాదులు నెం. 6 & 7 గా చేర్చమని కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యున్నారు. అయితే సదరు పిటీషన్ నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు ది. 10-05-2024వ తేదీ ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై పిటీషను తీర్మానం చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 10-05-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు

**శిష్టా రాంప్రసాద్**

న్యాయవాది & నోటరీ

మ్యూజియంరోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002. సెల్ : 9440738144.

3-5-2024.



**ప్రకటన**

**మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**

I.A. No. 34/2024 In I.P. No. 15/2021

Between :-

Mallempal Durga Rao ... పిటిషనర్/పిటిషనర్

And

Nudurumati Krishna Prasad & 2 Others

... రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్ 1 to 3

To

**R-1** : N. Krishna Prasad, S/o. (Late) N. Kameswara Rao, D.No. 3-2-59/3, Ramarajya Nagar, Cheruvu Centre, Vidhyadhara Puram, Vijayawada-12.

**R-2** : Pamarti Lakshmi,W/o. P. Nagendra, Flat No. 2, Mallesh Block, Vinayaka Residence, D.No. 26-109/1,Gollapudi, Vijayawada Rural.

**R-3** : Pamarti Nagendra, S/o. P. Subramanyam, Flat No. 2, Mallesh Block, Vinayaka Residence, D.No. 26-109/1, Gollapudi, Vijayawada Rural.

పై నెంబరు గల పిటిషన్‌ను పిటిషనర్ రెస్పాండెంట్సు నెం. 1 to 3 లపై దాఖలు చేసినారు. పై నెంబరు గల పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిన రెస్పాండెంట్సు అయిన మీ ముగ్గురు నోటీసులు తీసుకొనక కాలయాపన చేసినందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల కేసు ది. 24-06-2024న వాయిదా అయి యున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై నెంబరు గల కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమునందున శ్రీ కోర్టు వారు తీర్మానించగలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(By Order)

**R. SRINIVASA RAO**

ADVOCATE

9-76-36, N.V. Street, Kothapet, VIJAYAWADA-520001.

Cell No. 9397811733.

3-5-2024


# ప్రజల కోసం పోరాడే జెండా ఎర్రజెండా

సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్





**వలిగొండ: వే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భువనగిరి పార్లమెంటులో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు.ఎన్నికల ప్రచారంలో మండల పర్యటనలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేడు పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సిపిఎం అనేక ప్రజా పోరాటాలను నిర్వహించిందని కాంగ్రెస్,బిజెపి,టిఆర్ఎస్ పార్టీలు ప్రజల కోసం ఏం ఉద్యమాలు నిర్వహించారు తెల్పాలని అన్నారు ఎన్నికల్లో డబ్బు మద్యం విపరీతంగా పంచి గెలవాలని ఉద్దేశంతో ముందుకు వస్తున్నారని వారందరినీ ఓడించాలని ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని కోరారు ఈ ప్రాంతం నుండి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి సోదరులు ఎంపీలుగా గెలిచిన నియోజకవర్గం అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేకపోయారని విమర్శించారు కాంట్రాక్టులు పైరవీలు తప్ప వీటివల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ నాడు ప్రజలకు ఏమి చేయకుండా నియోజకవర్గంలో అందుబాటులో లేకుండా ఢిల్లీ చుట్టూ ప్రదర్శనలు చేశారని పదవి పోయిన తర్వాత వెంటనే పార్టీ మారి బిజెపిలోకి పోయి మళ్లీ బిజెపి అభ్యర్థిగా ముందుకు వస్తున్నారని ప్రజల కోసం ఏం చేశాడో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి ఎక్కడి నుండి వచ్చారో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్ ఈ ప్రాంతంలో ఉన్న మూసి జల కాలుష్యం అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా 10 రోజులపాటు బస్సు యాత్ర స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కారం కోసం 1000 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు రేషన్ కార్డులు లాంటి అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారని మిగతా పార్టీల అభ్యర్థులు ఒక్కరోజైనా ప్రజల కోసం రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారా అని ప్రశ్నించారు అందుకే ఈ ఎన్నికల్లో కేవలం ఓట్లు అడిగే నైతిక హక్కు సిపిఎంకు మాత్రమే ఉందని సిపిఎం అభ్యర్థి జహంగీర్ను ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్లో సిపిఎం ఏర్పడ్డ నాటి నుండి పోటీ చేస్తుందని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ద్వారా ప్రజలకు అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని గత 35 సంవత్సరాలుగా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పోరాడుతున్నానని ఒక అవకాశం ఇస్తే ఈ ప్రాంతంలో ఉన్న అనేక దీర్ఘకాలిక సమస్యలతో పాటు తాత్కాలిక సమస్యలను పరిష్కారం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజలందరూ ఒకసారి ఆలోచించి సిపిఎంకు ఈ ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ప్రచారం ప్రారంభించి వెలువర్తి కెర్చిపల్లి, మొగిలిపక ,తుర్కపల్లి,గోపరాజుపల్లి వెంకటా పురం, గ్రామాల్లో పర్యటించమని తెలిపారు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని కమ్యూనిస్టులు గెలవాలని ప్రజలందరూ భావిస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్,తీగల సాగర్,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య,కొండమడుగు నరసింహ,తప్పెట్ల స్కైలాబ్ బాబు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దోనూరు నర్సిరెడ్డి,దాసరి పాండు,సిపిఎం మండల కార్యదర్శి సిరిఫంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,కల్కూరి రామచందర్,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,వాకిటి వెంకటరెడ్డి,ఏలే కృష్ణ,కందడి సత్తిరెడ్డి,కవిడే సురేష్,దుబ్బ లింగం,కర్ణ కంటి యాదయ్య,వేముల నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపికి కొమ్ము కాస్తున్న మైనారిటీ ద్రోహులారా ఖబడ్దార్ !!

● షేక్ గౌస్ మొహిద్దీన్

ఛైర్మెన్,జిల్లా వక్ఫ్ బోర్డు



**విజయవాడ పశ్చిమ వే 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమంలో అన్నదమ్ముల వలే జీవిస్తున్న హిందూ ముస్లిం సోదరుల మధ్యమత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న మతతత్వ బిజెపికి చిల్లర పెంకుల కోసం సుజనా చౌదరికి కొమ్ముకాస్తున్న కొంతమంది మైనారిటీ ద్రోహులు తీరుపై ఈరోజు జరిగిన మైనారిటీ నాయకుల సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.తమ పాలనలో మైనారిటీలను ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా అణగదొక్కిన టిడిపి నాయకులు ఇవ్వాళ మైనారిటీలను దేశవ్యాప్తంగా ఊచకోత కోస్తున్న బిజెపికి మద్దతుగా మాట్లాడటం సిగ్గుచేటని గౌస్ మొహిద్దీన్ విమర్శించారు.టిడిపి హయాంలో ఒక్క మైనారిటీ మంత్రి లేకుండా,కనీసం మైనారిటీ ఎమ్మెల్యే కూడా లేకుండా పాలన చేసిన సంగతి రాష్ట్ర ప్రజలు మరిచారా అని ప్రశ్నించారు.టిడిపి అయిదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమానికి చేసిన బడ్జెట్ కేటాయింపులకు,నేటి వైసిపి ప్రభుత్వ కేటాయింపులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన.4 శాతం రిజర్వేషన్ కల్పిస్తే వాటిని అడ్డుకోవడానికి టిడిపి ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసిందేనని గౌస్ మొహిద్దీన్ అన్నారు.తమకు దక్కే చిల్లర డబ్బుల కోసం ముస్లిం మైనారిటీలను బిజెపి కి తాకట్టు పెట్టడం ఆల్లా దగ్గర కూడా క్షమాపణ ఉండదు. మరేమిటని ప్రశ్నించారు . ఆసిఫ్ గురించి మాట్లాడుతున్న ఈ మైనారిటీ నాయకులు సుజనా అవినీతి చరిత్ర గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు నియోజకవర్గం హద్దులు తెలియని, కొండప్రాంత సమస్యలు పట్టని సుజనా చౌదరి రేపు ఎన్నికల్లో ఓడిపోగానే హైద్రాబాద్ లోని తన నివాసానికో,ఢిల్లీ లోని తన బంగ్లా కో వెళ్తాడని మరి ఆసిఫ్ గెలిచినా,ఓడినా పశ్చిమ ప్రజల మధ్యనే ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి జి ఎమ్ సి భాషా మాట్లాడుతూ ఒక కార్పొరేటర్ గా చేసిన మైనారిటీ నాయకుడు షేక్ ఆసిఫ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డి ది అయితే,ఆయనపై ఢిల్లీ నుండి ఒక అవినీతి ఆర్థిక నేరగాడిని బిజెపి పక్షాన నిలిపిన దుర్మార్గ చరిత్ర చంద్రబాబుదని పార్టీ .రేపటి ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అండదండలతో ఆసిఫ్ భాయ్ ఘన విజయం సాధించబోతున్నారని,కానీ చరిత్రలో మీరు మైనారిటీ ద్రోహులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా జి ఎమ్ సి బాషా హెచ్చరించారు.... పత్రికా సమావేశంలో. జిల్లా కార్యదర్శి జిల్లా భాషి జిల్లా డైరెక్టర్ హబీబుల్లా,షాది ఖానా కమిటీ అధ్యక్షులుకాటన్ కరిముల్లా,జిల్లా మహిళాకార్యదర్శి సల్మా సుల్తానా,నాయకులు. ప్రముఖ వ్యాపారస్తులు సయ్యద్ నాసర్ కరిముల్లా న్యాయవాది మీరా హుస్సేన్, ముంతాజ్,నసీమా, హుస్సేన్ షరీఫ్ ,సర్దార్ ఖాన్ ,గోరు సలీం,కరీం ఖాన్ నజీర్, షాహిదా బేగం, రేష్మ బేగం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే!!

● ఉద్యోగాలు, అభివృద్ధి హస్తం ప్రభుత్వంతోనే

● మనాలి రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ లీడర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 3 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే అని అన్నారు రామగుండం సీనియర్ కాంగ్రెస్ లీడర్ మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం సాయంత్రం రామగుండం నగరపాలక సంస్థ 45వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ కొమ్ము వేణు ఆధ్వర్యంలో సుమారు 100 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మనాలి. ఈ సందర్భంగా మనాలి మాట్లాడుతూ...... ఉద్యోగాలు, అభివృద్ధి హస్తం ప్రభుత్వంతోనే అని తెలిపారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, శ్రీనివాస్, సతీష్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా వేదిక అభ్యర్థి బొర్రా కిరణ్ ఎన్నికల ప్రచారం





**రెడ్డిగూడెం మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి ):**మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండియా వేదిక అభ్యర్థిగా కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బొర్రా కిరణ్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనేయులు తో కలిసి తన ఎన్నికల ప్రచారాన్ని రెండో విడత రెడ్డిగూడెం మండలంలో ప్రారంభించారు. శుక్రవారం నాడు ఓబులాపురం, నరుకుళ్ళపాడు, రుద్రవరం, కుదప, కూనపరాజుపర్వ, శ్రీరాంపురం, ముచ్చినపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభల్లో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండియా వేదిక ప్రభుత్వం రావాలని అన్నారు. ప్రత్యేక హోదా, రాజధాని, విశాఖ ఉక్కు, యువతకు ఉపాధి, ఉద్యోగాలు రావాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

**ఆకట్టుకుంటున్న ఎర్రజెండా - మూడు రంగుల జెండా :**ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియా వేదిక అభ్యర్థి గెలుపు కోసం ఎర్రజెండా - మూడు రంగుల జెండా చూపరులను ఆకట్టుకుంటూ ఆలోచింపజేసేవిధంగా ఉంది. ఈ రెండు జెండాల్లో నిజమైన ప్రజా సేవకులు ఉన్నారని పలువురు చర్చించుకోవడం చూస్తే ప్రజల్లో ఈ పార్టీలకు ఉన్న ఆధరణ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.



**శేరిలింగంపల్లి, మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శేరిలింగంపల్లి పాత గ్రామంలో లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న జెర్రీ పా టి జైపాల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందెల కుమార్ యాదవ్ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందిస్తున్నటువంటి ఆరు గ్యారంటీలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేశారు చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ రంజిత్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జాంగిర్, గఫార్, పాశం సత్యనారాయణ యాదవ్, కృష్ణ, మహేష్ గౌడ్, అనిల్, గఫార్, ప్రవీణ్, శ్రీనివాస్, శ్యామ్, పవన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువజన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం చేశారు. చేవెళ్ల పార్లమెంటు డాక్టర్ రంజిత్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఎడిటోరియల్

## కూటమి పార్టీలకు గ్లాసు దెబ్బ.. మామూలుగా లేదు!

ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న టీడీపీకి సొంత కూటమి పార్టీ.. జనసేన ఎన్నికల గుర్తే.. పెద్ద డ్యామేజీగా మారింది. ఒకవైపు..కూటమిలో లుకలుకలు ఇంకా సెగ పెడుతూనే ఉన్నాయి. ధైర్యంగా మేనిఫెస్టోను ప్రకటించుకునే పరిస్థితి లేకపోవడం.. దీనికి బీజేపీ మద్దతుపై ఇంకా శషభిషలు కొనసాగుతుండడంతో.. పార్టీ నేతలు.. మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లలేక పోతున్నారు.ఇక, ఇప్పుడు కూటమి కట్టేలా కీలకంగా వ్యవహరించిన జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కారణంగా బీజేపీ, టీడీపీలకు మరో కీలక సమస్య ఎదురైంది. జనసేన పార్టీ గుర్తింపు ఉన్న పార్టీ కాకపోవడంతో ఇతర పార్టీల మాదిరిగా.. ఆ పార్టీకి పర్మినెంట్ ఎన్నికల గుర్తు లేకుండా పోయింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా. గుర్తు కోసం పోరాడుకునే పని ఏర్పడుతోంది. ఈ క్రమంలో తాజా ఎన్నికల్లోనూ గాజు గ్లాసును దక్కించు కునేందుకు గత డిసెంబరు నుంచి ఈ పార్టీ పోరాటం చేసిందిఎట్టకేలకు గ్లాసు గుర్తును దక్కించుకున్నా.. అది ఆ పార్టీ పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు నియోజకవర్గాలకు మాత్రమే పరిమితం అయింది. దీనికి కారణం.. ముందు చూపు లేక పోవడం. కూటమిగా ముందుకు వెళు న్నప్పుడు.. కేవలం జనసేనకు మాత్రమే గుర్తు పరిమితం కాదు. ఆ గుర్తు.. మూడు పార్టీలపైనా ప్రభావం చూపిస్తుంది. అయితే.. ఇప్పుడు ఇక్కడే పెద్ద మైనస్ జరిగింది. స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న టీడీపీ రెబల్స్ ఎక్కువ మంది.. ఈ గుర్తును దక్కించుకున్నారు.ఈ విషయంలో చేతులు కాలిన తర్వాత.. అన్నట్టుగా జనసేన మేల్కొంది. తమ గుర్తును వేరేవారికి కేటాయించవద్దని హైకోర్టులో పిటిషన్ వేసింది. అయితే.. అప్పటికే ఇంటి నుంచి ఓటు వేసే కార్యక్రమం రెడీ కావడం.. బ్యాలెట్ పత్రాలు కూడా ముద్ర ణ అయిపోవడంతో ఇలా చేయడ కుదరదని ఎన్నికల సంఘం తేల్చేసింది. అయితే.. జనసేనవ రకు మాత్రం కొంత రిలీఫ్ ఇచ్చింది. ఆ పార్టీ పోటీలో ఉన్న 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాల్లో మాత్రం గాజుగ్లాసును ఎవరికీ ఇవ్వబోమని తేల్చి చెప్పింది.కానీ, మిగిలిన వాటిలో మాత్రం స్వతంత్రులకు ఇవ్వక తప్పదని తెలిపింది. దీనిపై మరోసారి సోమవారం విచారణ జరగనుంది. కానీ, మార్చే అవకాశం లేదు. ఎందుకంటే.. మరో వారం రోజుల్లోనే ఎన్నికలు ఉన్నాయి. అభ్యర్థులు కూడా ప్రచారం చేసుకుంటున్నారు. సో.. ఎలా చూసుకున్నా మార్పు చేయడం అయ్యే పనికాదు. దీంతో రెబల్స్‌గా రంగంలోకి దిగిన టీడీపీ నేతల ద్వార.. ఆ పార్టీకి.. బీజేపీ పోటీ చేస్తున్న చోట్ల గాజు గ్లాసు గుర్తు దక్కించుకున్న వారితో .. ఈ రెండు పార్టీలకు తలబొప్పి కట్టడం ఖాయమని అంటున్నారు పరిశీలకులు.

## వ్యాపారులకు అన్నిరకాలుగా జైభారత్ నేషనల్ పార్టీ అండ

- వర్తక, కార్మికులకు ఉచిత డార్మిటరీ కాంప్లెక్స్
- ఏటా వంద కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి
- విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు

**విజయవాడ పశ్చిమ మే 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వర్తక, వాణిజ్య, వ్యాపార వర్గాలకు జైభారత్ నేషనల్ పార్టీ అండగా నిలుస్తుందని విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు హామీ ఇచ్చారు. విజయవాడ వన్ టౌన్ లో కార్మికులకు సౌకర్యం కోసం ఉచిత డార్మిటరీ కాంప్లెక్స్ నిర్మిస్తామని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలోని 37, 38 డివిజన్లో పూలబావి, సామారంగ్ చౌక్, మెడికల్ మార్కెట్ ప్రాంతాల్లో పోతిన రాము ప్రచారం చేశారు.



ఈ సందర్భంగా ఆయన వ్యాపారులతో మాట్లాడుతూ, జైభారత్ మ్యానిఫెస్టోలో నగరాభివృద్ధితోపాటు, వ్యాపారుల సమస్యలపైనా ప్రస్తావించామన్నారు. ఏపీలో వసూలయ్యే జి.ఎస్.టి., మార్కెటింగ్ పన్నులన్నీ అగ్రభాగం విజయవాడ వన్ టౌన్ నుంచే వస్తుందని పోతిన రాము వివరించారు. ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మ అయిన కాళేశ్వరరావు మార్కెట్, సామారంగ్ చౌక్, వస్త్రలత, గొల్లపూడి హోల్ సేల్ మార్కెట్ లలోని వ్యాపార, కార్మిక వర్గాల వారికి కనీసం టాయిలెట్ సౌకర్యాలు సరిగా లేవన్నారు. దీనిపై తాను ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రణాళిక సిద్ధం చేశాన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులకు, పనిచేసే కార్మికులకు ఉచితంగా ఉపయోగించుకునే డార్మిటరీ కాంప్లెక్స్ తాను ఏర్పాటు చేయిస్తానని పోతిన రాము హామీ ఇచ్చారు. దీనితోపాటు చిరు కార్మికులకు స్వల్పకాలిక రుణాలు ఇప్పించేందుకు కూడా తాను కృషి చేస్తానని తెలిపారు. బ్యాటరీ టార్చ్ కు వ్యాపార వర్గాల నుంచి మంచి స్పందన వస్తోందని, తమ జైభారత్ పార్టీకి అంతా మద్దతు తెలుపుతున్నారని ఆయన వివరించారు.

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించండి.

### -మేయర్ శాంతి కోటేశ్ గౌడ్,



**జవహర్ నగర్,మే,03: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి గబ్బిలాల పేటలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం మేయర్ శాంతి కొటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ప్రకటించారు.అందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈ ఆరు గ్యారంటీల అమలు చేస్తామని అన్నారని గుర్తు చేశారు.(1)మహాలక్ష్మి(2) రైతు భరోసా (3)గృహజ్యోతి (4)ఇందిరమ్మ ఇల్లు (5)వికాసం (6)చేయూతఈ గ్యారంటీలు మహిళల,వృద్ధుల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించడమే కాకుండా అమలు చేస్తుందన్నార.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా సోనియాగాంధీ ప్రకటించిందన్నారు.తెలంగాణ ప్రజలను అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నార.తెలంగాణకు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీల విషయంలో మహిళలకు ఆర్థిక సాయం బస్సులో ఉచిత ప్రయాణం కల్పించిందన్నారు.గత తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు మించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి కుటుంబాలకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రకటించిందాని అన్నారు.తెలంగాణ ప్రజలకు మేలు చేసేలా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందని,కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతోగెలిపించాలనిజవహర్ నగర్ ప్రజలను మేయర్ శాంతి కొటేష్ గౌడ్ కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి సీనియర్ నాయకులు తురుగొండ కొమురయ్య, పద్దెనిమిదోవ డివిజన్ అధ్యక్షులు వారికుప్పల మల్లేష్,మేడ బాబు,మంద శ్రీను,వరికుప్పల నగేష్,మేడ స్వామి,మహిళ అధ్యక్షురాలు శ్రీదేవి,గౌతమి,ఉమా,నవనీత,మమత,కవిత,దేవి, మానసా,కావ్య,గబ్బిలాల పేట బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## "పారదర్శకత,అవినీతి రహిత పాలన అంటే ఏమిటో చూపిస్తా !"

- గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ టి .సేవకుమార్



**విజయవాడ వేం 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలందరూ మెచ్చే విధంగా ప్రతి పైసా ప్రజాధనానికి జవాబుదారీగా ఉంటూ అవినీతి రహిత,పారదర్శక పాలన అంటే ఏమిటో చూపిస్తానని ,ప్రజలు వాస్తవాలను గుర్తించి తమ ఓటును "విజిల్"గుర్తుకు వేసి గెలిపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి. సేవ కుమార్ ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన తన మద్దతుదారులతో



,స్థానికులతో కలిసి శ్రీనివాసరావు తోట, సంపత్ నగర్, నల్లచెరువు ప్రాంతాలలో పర్యటించారు. ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యగా ఉందని స్థానికులు వివరించారు .పారిశుధ్యం మంచినీటి సరఫరా వంటి వసతులను మరింత మెరుగుపరచాలని కోరారు. తనను గెలిపిస్తే తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కారం కు తీవ్రంగా కృషి చేస్తానన్నారు. నిస్వార్థంగా పనిచేసే ప్రజాప్రతినిధులకు అధికారులు ఎంతో ఆనందంగా సహకరిస్తారు అన్నారు. 2001 వ సంవత్సరంలో శ్రీనివాసరావు తోటఅర్బన్ హెల్త్ సెంటర్ ను తన ఎస్ హెచ్ ఓ సంస్థ ద్వారానే ప్రారంభించి వైద్య సేవలు అందించిన విషయ%శీ% ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసునన్నారు .పదవుల కోసం , ధన సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని కేవలం వ్యవస్థలో మంచి మార్పు, రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఇవ్వడమే లక్ష్యంగా ఎన్నికలలో పోటీ చేస్తున్నానన్నారు .ప్రజలు వాస్తవాలను గుర్తించి అమూల్యమైన ఓట్లను విజిల్ గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు .ప్రచారంలో స్థానికులతో పాటు రమణ బాబు , అశోక్ ,అమీర్ ,రవి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## సకల కళా కారుడు వేము వందనం కి మరో పురస్కారం



**విజయవాడ వేం 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రచయిత గా, రంగస్థల నటులు గా,దర్శకుడు గా,కళామతల్లికి ఎన్నో దశాబ్దాలుగా సేవలు అందించిన వేము వందనం కి మరో గౌరవం దక్కింది. త్యాగరాయ గాన సభలోఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు సంస్కృతి సాహితీ షేవా ట్రస్టు ఐక్యంగ ఏర్పాటుచేసిన ఉగాది పురస్కారాల వేడుకల్లో సభా అధ్యక్షతవహించడమేగాక ట్రస్ట్ నుండి నేను సాహిత్యం, కళారంగాలకు చేస్తున్న కృషికి గుర్తించి వేము వందనం కి"కళారత్న" జాతీయ పురస్కారం 2024 తో సత్కరించడమైనది.ఈ పురస్కారంశ్రీ దైవజ్ఞ శర్మ, జబర్దస్తీ సీనియర్ నటుడుఅప్పారావు , ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీశంఖర్, రామపాదుకలరూపశిల్పి శర్మ తదితరుల హస్తాల మీదుగా వేము వందనం ఈ అవార్డు అందుకున్నారు. ఇలా అవార్డు అందుకోవడంఅద్భుతంగా భావిస్తూ, అందరికి తన కృతజ్ఞతలుతెలుపు కుంటూ.. కళా కారుల ను ప్రోత్సాహకాలు అందిస్తున్న ఈ కార్యక్రమం నిర్వాహకులకుకళాభి వందనాలతో రుణపడి ఉంటానని అవార్డు గ్రహీత వేము వందనం అన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం పొడిగించాలి

- ఎన్నికల ముందు రోజు వరకూ ఉద్యోగులను పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అనుమతించాలి.
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 5వ తారీఖున నీట్ పరీక్ష ఉండటం ,ఎన్నికల శిక్షణ తరగతులకు ఉద్యోగులు హాజరవ్వటం , పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ను నియమించుకోవటానికి తగు సమయం ఇవ్వాలని దానికోసం ఫేసిలిటేషన్ సెంటర్లను ఎన్నికల ముందు రోజు వరకు కొనసాగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో విజ్ఞాప్తి చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉద్యోగుల్లో కొన్ని అనుమానాలు ఉన్నాయని కేవలం వారికి కేటాయించిన తేదీల్లో మాత్రమే వినియోగించుకోవాలనే అపోహాలో ఉన్నారని ఉద్యోగుల అపోహలను తొలగిస్తూ పోస్టల్ బ్యాలెట్ 100% వినియోగానికి తగు చర్యలు తీసుకుని తగు సూచనలతో కూడిన మార్గదర్శకాలు రాష్ట్రంలో ఎన్నికల అధికారులకు ఇవ్వాలని, ఫెసిలిటేషన్ సెంటర్లను 12వ తారీకు వరకు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలి

- ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ వేం 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. టీడీపీ ఉత్తరాంధ్ర జిల్లాల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నివాసంలో శుక్రవారం డివిజన్ ఇన్ చార్జ్ లు, బూత్ కన్వీనర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, సుజనా చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి డివిజన్ లోని ఏరియా కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా కలుసుకోవాలన్నారు. కూటమి గెలుపే లక్ష్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని, జగన్ అయిదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. వచ్చే ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, అందరూ ఐక్యంగా ఉండి ఎన్డీయే కూటమి గెలుపునకు సహకరించి అరాచక పాలనను అంతం చేయాలని సుజనా విజ్ఞప్తి చేశారు.



**జగన్ పనైపోయింది -బుద్దా వెంకన్న** వైసీపీ ప్రజాదరణ కోల్పోతోందని, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు కూటమిలో చేరుతున్నారని బుద్దా వెంకన్న అన్నారు. విద్యాధరపురం 39వ డివిజన్ లోని వన్ టౌన్ శివాలయం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ నాగమణి సహా రెండు వందల మంది కార్యకర్తలు బుద్దా వెంకన్న నివాసంలో టీడీపీ మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, డివిజన్ టీడీపీ అధ్యక్షులు రేగళ్ళ లక్ష్మణరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి సుజనా చౌదరి, కొనకళ్ళ నారాయణ కండువాలు కప్పి ఆహ్వానించారు. అరాచక పాలనను ప్రజలు వదిలించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని బుద్దా వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికారి ప్రతినిధి నాగుల్ మీరా, 39 డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పద్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి..



**వలిగొండ:మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని అరూర్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడిపిస్తుందన్నారు.అలాగే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్,ఎంపీటీసీ సామరాం రెడ్డి,మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటగిరి ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణను గెలిపించండి

### - ఉపసర్పంచ్ ఉండేలా శ్రీనివాసులురెడ్డి



**కలువాయి, మే 03 (వార్తప్రభ)** : నెల్లూరు జిల్లా కలువాయి మండలం దాచూరు గ్రామంలో రెండోరోజు సర్పంచ్ రాజుల అనురాధ మరియు ఉపసర్పంచ్ ఉండేలా శ్రీనివాసులురెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సోమయ్య ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ గారికి సైకిల్ గుర్తు పైన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు గారికి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో రాష్ట్రంలో కూడా చంద్రబాబు అధికారంలోకి రావాలని అలా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పరిపాలన చేసిందని ప్రజలను అష్ట కష్టాలకు గురిచేసిందని ఒక రూపాయి డబ్బులు ఇచ్చి పది రూపాయలు ప్రజల దగ్గర నుంచి వసూలు చేసిందని దీన్ని ప్రజలు గమనించి మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ గారిని ఎంపీగా వెలగపల్లి వరప్రసాద్ రావు గారిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. అలాగే ఈవీఎం మిషన్లో ఓటు ఎలా వేయాలో ఈవీఎం నామునతో ప్రజల్లో అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కొలుమూరు వేణురెడ్డి, వంగూరు నారాయణరెడ్డి, నర్ల దొరబాబు, మునగాల రామ్మోహన్, మజ్జిగ పెంచల రెడ్డి, హరిప్రసాద్, శివ మొదలగు కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు.

## తారపేటలో తెదేపా నాయకుల ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమనియోజకవర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో వన్ టౌన్ తారపేట ఐరన్ మార్కెట్ లో శుక్రవారం బీజేపీ జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివానాద్ (చిన్ని) ని మరియు టీడీపీ జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి యలమంచిల సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ తారపేటలో ప్రతి షాప్ కి కరపత్రాలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగానియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు ఆర్ మాధవ మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితి బట్టి ప్రజలు కార్మికులు అందరూ కూడా ఎన్డీయే కూటమిని విజయంని ఆశిస్తున్నారని,రానున్న ఎన్నికలలో జగన్ ని దింపడానికి ప్రజలు సిద్ధము ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం యువత ఉపఅధ్యక్షులు దేవర కళ్యణ్, బాలసాయి, శశి, బాలరాజు, గౌరీశంకర్, చంటీ, నాని, దిలేస్, సాయి, రాయన శ్రీకాంత్,దుర్గారావు,తదితరులు పాలుకొన్నారు.

## డాక్టర్ ఉగ్ర గెలుపే లక్ష్యంగా టిడిపి శ్రేణుల విస్తృత ప్రచారం



**కనిగిరి మే 3 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో శుక్రవారం టిడిపి శ్రేణులు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే లక్ష్యంగా పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలన్నా,, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, నిమ్జ్ ఏర్పడాలన్న, త్రిబుల్ ఐటీ పామూరు మండలానికి రావాలన్నా,డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. పామూరు మండలంలో త్రిబుల్ ఐటీ ఏర్పాటు అయితే పామూరు పట్టణం సస్యశ్యామలమవుతుందని, వలసలు లేని ప్రాంతంగా చూడగలమని వారు పేర్కొన్నారు. ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, బూత్ కమిటీ సభ్యులు షేక్ చిన్న హజరత్, షేక్ ఖాజా రహమతుల్లా, షేక్ చిన్నబాబు తదితర టిడిపి శ్రేణులు సుడిగాలి ప్రచారం నిర్వహించారు.

## శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో చీరల వేలం పాట



**విజయవాడ పశ్చిమ వేం 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో అమ్మవారికి భక్తులచే సమర్పించిన చీరలు, జాకెట్లు శుక్రవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దేవాదాయ ధర్మాదాయశాఖ వారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యన్.అరుణ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ వేలంపాటలో భక్తులు విరివిగా పాల్గొన్నారు.పాట పాడిన వారు రుసుం చెల్లించి రశీదులు పొందారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు మాట్లాడుతూ మరలా శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బహిరంగ వేలంపాట జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు,కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు(పిసి),పిళ్ళా విజయ్ కుమార్, ఈది ఎల్లారావు, గూడేల రామకృష్ణ (ఆర్కే) తదితరులు పాల్గొన్నారు.

# సైనికుడిలా పనిచేస్తా.... ఆశీర్వదించండి

● ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ మే 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలు ఆశీర్వదిస్తే సైనికుడిలా పని చేసి విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు కంచంపల్లి హరి నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 53వ డివిజన్ బీజేపీ కార్యాలయాన్ని శుక్రవారం సుజనా చౌదరి ప్రారంభించారు. ఎన్నికల్లో ప్రజలందరూ తనకు ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలను ఎన్డీయే కూటమి మేనిఫెస్టోను రూపొందించామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం సేవకుడిలా కష్టపడతానన్నారు. ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల గోవింద్, 53వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి భాస్కర్, మహదేవ్ సురేష్, 52వ డివిజన్ అధ్యక్షుడు పగడాల లక్ష్మణ్, బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు ఒమ్మి అన్నపూర్ణ, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి దమ్మాయిగూడ నాయకులు..

● వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,కౌన్సిలర్ పావణి నరేందర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ గుప్తా. ● కండువా కప్పి ఆహ్వానించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.

**కీసర,దమ్మాయిగూడ, మే,03:(వార్తా ప్రభ)**దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరెందర్ రెడ్డి,కౌన్సిలర్ పావణి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లో రోజుకు



కాంగ్రెస్ పార్టీ కి ఆదరణ పెరుగుతుందని,మల్కాజిగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీపీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,దమ్మాయిగూడ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు శోభారాణి,యూత్ సోమేశ్,ప్రసాద్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్,ఈగ శ్వేత రాజు, ముదిరాజ్,దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీటీపీఎస్ కోల్ ప్లాంట్ లో ప్రమాదం



**ఇబ్రహీంపట్నం మే 03(వార్తా ప్రభ ప్రతినిధి)**: – డాక్టర్ ఎన్టీటిపిఎస్ కోల్ ప్లాంట్ లో జరిగిన ప్రమాదంలో మహిళా కాంటాక్ట్ కార్మికురాలు తీవ్రంగా గాయపడింది. లభించిన వివరాలు మేరకు జూపూడి గ్రామానికి చెందిన బాణావత్ కోటేశ్వరి వీటీపీఎస్ లో కాంట్రాక్ట్ కార్మికురాలిగా విధులు నిర్వహిస్తుంది. శుక్రవారం నాడు కోల్డ్ ప్లాంట్లో ప్రమాదం జరగడంతో కోటేశ్వరి తీవ్రంగా గాయపడింది. బొగ్గు వాగన్ ఢీకొనడంతో ఆమె రెండు కాళ్లు, చెయ్యి నుజ్జునుజ్జు అయ్యాయి. బాధితురాల్ని విజయవాడ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్లే ప్రమాదం జరిగిందని ఆమె తరపు బంధువులు వాదిస్తున్నారు. కొద్దికాలం క్రితం ఇదేవిధంగా ప్రమాదం జరిగి ఇబ్రహీంపట్నానికి చెందిన కాంట్రాక్టు కార్మికుడి బలి అయినా సంగతి విదితమే. గుణపాఠం నేర్వని ఎన్టీటీపీఎస్ అధికారులు.. సంఘటనపై కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్టీటీపీఎస్ లో ప్రమాదాలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి.. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్

# చేజర్లలో ఇంటింట ప్రచారంలో తూమాటి

## జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి–తూమాటి



**చేజర్ల మే 03 (వార్తాప్రభ)** మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేజర్లలో శుక్రవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైశ్య బజార్ తూర్పు వీధి పడమటి వీధి దక్షిణపు వీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి వైసిపి కరపత్రాలు వైఎస్ఆర్సిపి మ్యానిఫెస్టో బ్యాలెట్ నమూనాను ఓటర్లకు అందజేసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిలను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ పథకాలు అన్నీ వాలంటీర్ల ద్వారా సకాలంలో తిరిగి ఇంటికి చేరాలంటే మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొని జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం మాలకొండా రెడ్డి సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు యువ నాయుకులు తూమాటి వంశీ కృష్ణ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మస్తాన్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఉప సర్పంచ్ పుల్లయ్య రసూల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాలో 3 రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

● ఈ నెల 7, 8, 9 తేదీల్లో హెూంఓటింగ్ ● 23 వేల మందికి పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్న ఓటర్లు ● పీవోలు, ఏపీవోలకు 4, 6 తేదీల్లో శిక్షణ కేంద్రాల వద్ద పోస్టల్ బ్యాలెట్ వినియోగం ● ఇతర అధికారులు, సిబ్బందికి ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఓటు వేసేందుకు అవకాశం ● హెూం ఓటింగ్ ద్వారా 1,052 మంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు ● జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ పశ్చిమ మే 3 (వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ విధులతో పాటు ఎన్నికలకు సంబంధించిన ఇతర విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందితో పాటు హెూం ఓటింగ్తో కలిపి మొత్తం 23 వేల మందికి పైగా ఓటర్లు బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లిరావు పరిశీలించారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్ పాల్, నరీందర్ సింగ్ బాలిలతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోలింగ్ బూత్కు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోలేక హెూం ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హత ఉన్న 1,052 మంది ఓటర్లకు వారి ఇంటి వద్దనే ఈ నెల 7, 8, 9 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 5 గంటలలోపు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఓటు హక్కు ఉండి సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ఈ నెల 2వ తేదీ ఉదయం వరకు అత్యవసర సేవలకు చెందిన 706 మందికి, 6,191 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకుబీ 5,115 మంది సెక్టార్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, డ్రైవర్లకు, 231 మంది మైక్రో అబ్జర్వర్లకు, 1304 మంది పోలీస్ సిబ్బంది, 452 మంది ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, ఎక్స్సర్వీస్మెన్, ఇతర యూనిఫాం సర్వీసెస్ లకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారుఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న మరో 2,641 మంది ఎన్నికల అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చెందిన 150 మంది, ఇతర జిల్లాలకు చెందిన 625 మంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న అధికారులు, సిబ్బందికి మరియు హెూం ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నెల 4, 6 తేదీల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు వారికి కేటాయించిన నియోజకవర్గంలో ఎన్నికల విధులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని.. శిక్షణ పొందే కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో ఎన్టీఆర్ జిల్లాతో పాటు సరిహద్దు జిల్లాలకు




సంబంధించిన పీవోలు, ఏపీవోలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది అనగా పోలీస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, డ్రైవర్లు, క్లీనర్లు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, వెబ్క్యాస్టింగ్, మైక్రోఅబ్జర్వర్లు తదితర సిబ్బంది వారికి ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో ప్రత్యేక బృందాలు హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి గృహానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు.

# జగనన్నతోనే పేద, మధ్య తరగతి వర్గాల భవిష్యత్తుకు భరోసా

## –రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమమే 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరుపేదల జీవన ప్రమాణాలు పెంచడమే అసలైన అభివృద్ధి అని నమ్మి.. సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 28వ డివిజన్ లో శుక్రవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగదు బదిలీలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చంద్రబాబు పేదలు, మహిళల ఆర్థికాభివృద్ధి గూర్చి ఏనాడూ ఆలోచించలేదని విమర్శించారు. కానీ సంక్షేమ పథకాలను అసామాన్యంగా అమలు చేస్తూ ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాల మీద సంక్షేమ పథకాలు అందేవని, కానీ నేడు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందేలా సీఎం జగన్ చేశారని వెల్లడించారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం.. ఇలా ప్రతీ అంశంలోనూ జగనన్న ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

### అగ్రవర్ణ పేదలకు ఆర్థిక చేయూత

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని పథకాలనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరిచారని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర అగ్రవర్ణ సామాజికవర్గాల్లోని పేద మహిళలకు కూడా మేలుచేయాలన్న సత్సంకల్పంతో ఈబీసీ నేస్తం పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. రెండో విడత ద్వారా సెంట్రల్లో 2,593 మందికి రూ. 3.65 కోట్ల లబ్ధి చేకూర్చగా.. తొలి విడతలో 1,947 మంది ఖాతాలలో రూ. 2 కోట్ల 92 లక్షల 5 వేలు జమ చేసినట్లు చెప్పారు. మొత్తంగా రూ. 6.81 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని అక్కచెల్లెమ్మలను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

### ఐదేళ్లలో అక్షరాల రూ. 23.11 కోట్ల సంక్షేమం

మహిళా సంక్షేమం కోసం మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలు



కావడం లేదని మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా డివిజన్లో ప్రతి నెలా 922 మందికి ఇంటి వద్దకే రంఛన్ గా పింఛన్ అందజేయడం జరుగుతోందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 857 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 2.64 కోట్లు., అమ్మఒడి పథకం ద్వారా 867 మంది తల్లులకు రూ. 2.66 కోట్లు., చేదోడు ద్వారా 71 మందికి రూ. 14.90 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 139 మందికి రూ. 35.10 లక్షలు., జగనన్న విద్యాదీవెన ద్వారా 570 మందికి రూ. 2.04 కోట్లు., వసతి దీవెన ద్వారా 525 మందికి రూ. 62 లక్షలు., కాపు నేస్తం ద్వారా 60 మందికి రూ.18.90 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 1,105 మందికి రూ. 32.50 లక్షలు., వైఎస్సార్ చేయూత ద్వారా 303 మందికి రూ. 1.30 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు తెలిపారు.

### జగనన్న సురక్ష నభూతో నభవిష్యత్

ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయమని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 46 లక్షల మంది ఇళ్లను 2.60 లక్షల మంది వాలంటీర్లు., 1.5 లక్షల మంది సచివాలయ సిబ్బంది., 3 వేల మంది మండల స్థాయి అధికారులు సర్వేచేసి.. 93.57 లక్షల మందికి కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, ఫ్యామిలీ మెంబర్ సహా 11 రకాల సర్టిఫికెట్లు రూపాయి ఖర్చు లేకుండా అందించారని పేర్కొన్నారు. దేశచరిత్రలో ఈ స్థాయిలో సమస్యలు పరిష్కరించి.. సర్టిఫికెట్లు జారీచేసిన దాఖలాలు లేవని మల్లాది విష్ణు అన్నారు. మూడు సార్లు అధికారంలో ఉండి.. ఇటువంటి ఏ ఒక్క మంచి కార్యక్రమాన్ని అయినా చంద్రబాబు చేపట్టారా..? సమాధానం చెప్పాలన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి 1,03,399 కుటుంబాలను వాలంటీర్లు సర్వే చేసి.. 36,367 మందికి పలు రకాల సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధికి జగనన్న సురక్ష ఒక నిదర్శనమని తెలియజేశారు. కార్యక్రమంలో 33వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, నాయకులు కనపర్తి కొండా, గండూరి మహేష్, అఫ్రోజ్, బాబ్జి, యక్కల మారుతి, దత్తు, వెంకట్రావు, రిజ్వాన్, చిన్నారావు, స్వామి, దుర్గాప్రసాద్, పోలినాయుడు, మోహన్, శ్రీను, ఆర్కే, రాజారత్నం, ప్రేమ్, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్,మే, 03:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, ఇంటింటి ప్రచారంలో పాల్గొని కార్యకర్తల్లో క్యాడర్ లో జోష్, ఉత్సాహాన్ని కల్పిస్తూ పట్నం సునీత మహేందర్ రెడ్డి అధిక మెజారిటీ తో గెలుపు ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని, 6 గ్యారంటీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,పలు డివిజన్ లో ప్రచారంలో పాల్గొని వివరించారు. ఈ కార్యక్రమంలో మారగోని వెంకటేష్, అశోక్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం అలవర్చుకొని ఉన్నత స్థితికి ఎదగాలి



**తొర్రూరు మే 3(వార్తా ప్రభ)**చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ఉన్నత స్థితికి విద్యార్థులు ఎదగాలని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 జీపీఏ సాధించిన శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు ,దేవులపల్లి సిరి నాగపురి హంసిక లను శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెరిగాయని, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుటకు కార్పొరేట్ స్థాయిలో పట్టణ కేంద్రంలో విద్యను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు పదవ తరగతి కీలకమని, భవిష్యత్తులో పలు రంగాల్లో రాణించేందుకు పదవ తరగతి దోహదపడుతుందన్నారు. తల్లిదండ్రుల్లో పిల్లల విద్య పట్ల ఆసక్తి చూపాలని, నాణ్యమైన విద్య వారికి అందించేందుకు ఎంత ఖర్చుకైనా వెనకాడటం లేదని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రతిష్టను నిలిపేలా విద్యార్థులు రాణించడం గర్వకారణమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటుకు చొరవ చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజిఎం చేతన్, ఎజీఎం రాజేశ్వర్ రెడ్డి,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్,జడ్ఏసి శివ కోటేశ్వరరావు,ఎజెడ్ ఏసి శ్రీహరి,అకాడమిక్ డిన్ డి. యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని,ప్రైమరీ ఇన్చార్జి పు ష్ప, ప్రైమరీ ఇన్చార్జి శ్వేతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థులను గెలిపించాలంటూ నాయకులు ప్రచారం



**అనుమసముద్రంపేట మే 03 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ తరపున ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న ఆనం రామ నారాయణ రెడ్డిని నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు పర్యవేక్షణలో మండలంలోని చిరమణ సిబివరం గుంపర్లపాడు ఏఎస్పేట తదితర గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు చిరమణ గ్రామంలో మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సత్యాల సరాలు




మట్టితో మమేకమైతే
విత్తు రూపు దాల్చుతుంది
రైతన్నలు చెమటోడ్చితే
నోటికి ముద్ద దొరుకుతుంది
శ్రద్ధ కలిగి చదివితేనే
భవిత బంగారమవుతుంది
సంస్కారం అబ్బితేనే
గౌరవమే దక్కుతుంది
రెక్కలు రెండు చాపితేనే
పక్షి ఎగరగల్గుతుంది
బద్ధకాన్ని వదిలితేనే
శ్రమ సౌందర్యం తెలుస్తుంది
దేన్నైనా శోధిస్తేనే
వాస్తవం బయటపడుతుంది
అనుభవాలు వస్తేనే
విషయావహన ఉంటుంది
ఆదర్శం చూపితేనే
అనుకరణ సాధ్యమవుతుంది
ఆచరణలో పెడితేనే
చరితము లిఖింపబడుతుంది
సదా పరిశ్రమ ఉంటేనే
కదా విజయం వరించేది
చిరునవ్వులు చిందితేనే
ముఖం కాగడా వెలిగేది

–గద్వాల సోమన్న,
9966414580

## NRR unstoppable 100 yrs. Telugu Head..ANR College.





తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి అధిపతిగా గుడివాడ పుర వీధుల్లో సగర్వంగా నడయాడిన మేరునగధీరులు నూతులపాటి రాఘవరావు గారు. పొట్టిగా ఎన్ ఆర్ ఆర్ అని పిలుచుకునే



అక్కినేని నాగేశ్వరరావు కళాశాల తెలుగు శాఖాధిపతులు వారు. వారి నూరు సంవత్సరాల జన్మదినం నేడు. గుడివాడలో ఆయన ఒక భాషా శిఖరం. వేలాది ఏఎన్నార్ కళాశాల విద్యార్థులకు ఆయన స్వయంగా గురువు. ఎం.పి.సి, బైపిసి అని గ్రూపులు వేరైనా తెలుగు భాష మాత్రం ఒకటే. గుడివాడ పట్టణం లో సభకు అధ్యక్షత వహించే అవకాశం ముందుగా వీరికే. అత్యంత సౌమ్యంగా సమర్థవంతంగా పంచె ఉత్తరీయం ధరించి, మేధస్సుకు సంకేతాలుగా చెవిపై వెంట్రుకలు చెదరని చిరునవ్వు...నోరు విప్పితే ముత్యాల వంటి తెలుగు పదాలు, కళ్ళు సూటిగా చక్కని హావభావాలతో 5-6 దశాబ్దాల పాటు తెలుగుదనానికి నిలువెత్తు సంతకంగా భాసిల్లిన ఎన్నారార్ గారు వంద వ పుట్టినరోజు జరుపుకుంటున్న వేళ తిరుపతిలో వాళ్ళ పిల్లల ఇంట ఉండటం ఉచితమే. అయితే గుడివాడ తీసుకుని వచ్చి అందరితో ఒకసారి కలిసే కార్యక్రమం నిర్వహించాలని కుటుంబ సభ్యులు భావిస్తున్నారని సమాచారం. అదే జరిగితే ఎంతో సంతోషంగా వారి పాద పద్మాలకు ప్రణమిల్లవచ్చు.కమ్మ మహాజన సంఘం సభలోకి పుష్పగుచ్ఛంతో నన్ను ఆహ్వానిస్తూ ఎన్. రాఘవరావు గారు. ఉగాది సత్కారాలు పొందిన ఆత్మీయ గురువులు డాక్టర్. యెర్నేని వెంకటేశ్వరరావు, శ్రీ నూతులపాటి రాఘవరావు గారితో పాటు ప్రియ మిత్రులు డా. పొట్లూరి గంగాధరరావు గారు ఇతర కమ్మ సంఘం పెద్దలుతో మరీ నూతన యవ్వనం లో గ్రంథాలయంలో కవి సమ్మేళనం సందర్భంగా నేను, జస్టిస్ గోవిందరాజులు గారు, మరో జస్టిస్ గారు, నూతులపాటి రాఘవరావు, సి.ఆర్.దాసూ, దొండపాటి దేవదాసు, లెక్చరర్ సుకన్య గారు, కుమారి తులసీ, కుమారి లీలా, నాటి మాంటిస్సోరి లోని మహిళా గ్రంథాలయాధికారిణి. ఇలాంటి కవి సమ్మేళనాల మధుర జ్ఞాపకాలు నూతలపాటి రాఘవరావు గారు, బాలబంధు బి.వి. నరసింహారావు గారు, కోదూరి శ్రీరామకవి, కొండపల్లి దశరధరామిరెడ్డి, డాక్టర్ యెర్నేని వెంకటేశ్వరరావు, గోపరాజు సాంబశివరావు, హైమావతి, సూరపనేని మనోరమ దేవి, చిలకమర్తి దుర్గా ప్రసాద్ గారు తదితరులతో ఎన్నో.. ఎన్నెన్నో.. అందుకు ఒకే కారణం దొండపాటి దేవదాసు గారు... వారే నా ప్రొడ్యూసర్ అండ్ మెంటార్.

**ఎమ్మెస్వి సత్యనారాయణ బాబు, గుడివాడ**

## యాదవుల అభివృద్ధి పథకాలు ఎక్కడ?...

### ● గొర్రెల పథక నగదు బదిలీకి తేదీని ప్రకటించాలి..



**పెద్దపల్లి,మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్ నందు యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మారం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో యాదవ ఆత్మీయులతో సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు పత్రికా ప్రకటనలో మేకల మల్లేశం యాదవ్, సందనవేని రాజేందర్ యాదవ్ ల పేర్లతో విడుదలైన పత్రిక ప్రకటనను ఖండిస్తూ వారికి అఖిల భారత యాదవ మహాసభ సంబంధించిన పదవులు జిల్లా స్థాయివి అనీ, నేను రాష్ట్రస్థాయి పదవి బాధ్యతలను నిర్వహిస్తున్నానని అఖిల భారత యాదవ మహాసభకు మారం తిరుపతి యాదవ్ కు సంబంధం లేదు అన్నట్టుగా ప్రకటన చేశారని వారి అజ్ఞానపు బుద్ధిని క్షమిస్తూ ఖండిస్తున్నానన్నారు. దీనికి కారకులు స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు, మంత్రి శ్రీధర్ బాబు ల ఒత్తిడి మేరకు అలాంటి చర్యలకు వారు పాల్పడ్డారని గ్రహిస్తున్న ఆన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ గా మేకల మల్లేశం యాదవ్ నియమితులయ్యారని, గత ప్రభుత్వలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కాకుండా ఉన్నాయని, వాటికి ఎక్కడ ఇబ్బంది, ఆటంకాలు కలుగుతాయో అనే ఉద్దేశంతో మేకల మల్లేశం యాదవ్ ఒత్తిడికి లోనై సంతకం చేసి ఉంటారని నేను భావిస్తున్నానని అన్నారు స్వార్థ రాజకీయాలతో అధికారం ఎటువైపు ఉంటే అటు ఉండే వ్యక్తుల గురించి నేను పెద్దగా పట్టించుకోనని, నిస్వార్థంతో యాదవులకు సేవ చేస్తున్నానని దానిని పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవులందరూ గుర్తిస్తున్నారని తన పోరాటాలు, ఉద్యమాలే దానికి సాక్ష్యం అని అన్నారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆరు మార్కెట్లను పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసుకోగలిగినామని, అట్టి మార్కెట్లకు అంత అయితే నిధులు కేటాయించాలని, గతంలో కుందనపల్లి మార్కెట్ కు గత ప్రభుత్వం 25 లక్షలు కేటాయించి షెడ్డును, చుట్టూ ఫెన్సింగ్ ను బోరుబావిని ఏర్పాటు చేసి గొర్రెల కాపరులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు యాదవులకు ఎలాంటి అభివృద్ధి ఫలాలు అందిస్తారో తెలియపరచాలని, పెద్దపల్లి నియోజక వర్గంలో ఉన్న పెద్దపల్లి మండలంలో రాజీవ్ రహదారిని ఆనుకొని గొర్రెల మేకల మార్కెట్ కు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించేలాగా కృషి చేయాలే గాని, యాదవ జాతిలో చిచ్చుపెట్టేలాగా ప్రవర్తించొద్దని తిరుపతి యాదవ్ హెచ్చరించారు.వారు పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు ఓదెల మల్లన్న గుడి చైర్మన్ యాదవ్ కే పదవిని ఇస్తారా అని యాదవ్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల 50 వేల మంది గొర్రెల పథక లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీని ఎప్పుడు చేస్తారని, రుణమాఫీ రాగానే నగదు బదిలీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తేదీని ప్రకటించే విధంగా కనీసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రయత్నం చేశారా అని యాదవ్ ప్రశ్నించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగుతూ, కించపరుస్తూ అగౌరవపరిచే చర్యలకు పూనుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దైవంగా భావిస్తూ 45 సంవత్సరాలుగా గోదావరిఖని ప్రాంతానికి చెందిన కాల్వ లింగస్వామి యాదవ్ నీతిగా, నిజాయితీగా కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి వారు ఎందరో యాదవులు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఏమైనా ఇచ్చారా,ఇస్తారా అని ప్రశ్నిస్తూ కాలువ లింగస్వామి యాదవ్కు తక్షణ అధికార పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా అవినీతిపరులకు అండగా ఉంటూ వ్యక్తిగత దాడులకు దిగుతారా, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నా మీదకు వ్యక్తిగత అవమాన, అగౌరవ దాడులకు దిగుతారా పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవులు చూస్తున్నారన్నారు. యాదవ సంఘీయులు ఆలోచించి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ లక్ష్మణ్ యాదవ్ కి రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గుంజుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా అని, మొన్న కేటాయించిన చైర్మన్లలో కనీసం లక్ష్మణ్ కి కేటాయించి ఉంటే సంతోషించే వాళ్ళమన్నారు., అఖిల భారత యాదవ మహాసభ ఎప్పుడు ఏ పార్టీకి మద్దతు ఇవ్వదని మొన్న ప్రకటించిన మద్దతు ఇద్దరి ముగ్గురికి సంబంధించిందన్నారు. అఖిల భారత యాదవ మహాసభకు, ఆ మద్దతుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రామగుండం నియోజకవర్గంలో గత ప్రభుత్వ సహాయ సహకారాలతో కుందనపల్లి గ్రామంలో గొర్రెల మార్కెట్ ను ఏర్పాటు చేసుకున్నామని, ఆ మార్కెట్ను గుంజుకుంటామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అంటున్నారని, మరి ఎలా గుంజుకుంటారో అభివృద్ధి చేయడానికి చేతకాక గొర్రెల కాపర్లు యాదవులు కురుమలు కష్టపడి సాధించుకున్న మార్కెట్ను గుంజుకుంటారా దానికి పూర్తి వివరణ రామగుండం ఎమ్మెల్యే ఇవ్వాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమ రూపం దాలుస్తుందన్నారు. మారం తిరుపతి యాదవ్ వ్యక్తిగతంగా టిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నానని, ఒక యాదవుడిగా నీతి, నిజాయితీ తప్పకూడదని మనకు మేలు చేసిన పార్టీకి మనం తోడుగా ఉండాలని ఉద్దేశంతో నాకు నేనుగా నా ఆత్మీయులతో కలిసి ఈరోజు బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతును ప్రకటిస్తున్నానని తెలిపారు. మంత్రివర్యులు ఎమ్మెల్యేలు యాదవులలో చిచ్చుపెట్టే చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోకాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ కొమురయ్య, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, సలేంద్ర రాములు యాదవ్, గొడుగు మల్లేష్ యాదవ్, ఓదెల మండలం గొర్ల కాపర అధ్యక్షుడు బండ నిఖిల్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రావుపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు మంద స్వామి యాదవ్,జూలపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య, మల్లెతుల నరసయ్య మల్లెపూల మల్లేశం పోల గాని సతీష్, పెద్ద కాల్వల గ్రామ శాఖ అధ్యక్షుడు బాపు యాదవ్ పొలం మల్లయ్య వేల్పుల కుమార్, సదయ్య శంకరయ్య, కాలువ కొమురయ్య కత్తర్ల స్వామి, వేంసాని కొమురయ్య యాదవ్, మారం ఐలయ్య యాదవ్, మల్లెత్తుల రమేష్ యాదవ్, మారం వెంకట రమణ యాదవ్, మల్లెతుల రమేష్ యాదవ్, మారం వెంకటేశం యాదవ్ మరియుయాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని

## మోసం చేసిన బిజెపి, వైసీపీ పార్టీలను ఓడించండి.



**విజయవాడ పశ్చిమ మే 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏ ఐ వై ఎఫ్ 65వ అవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందాయని అఖిలభారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు విమర్శించారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ 65 వ అవిర్భావ దినోత్సవ సందర్భంగా విజయవాడ హనుమాన్ పేట లోని దాసరి నాగభూషణరావు భవన్ వద్ద పతాకావిష్కరణ జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా గోవింద రాజులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,నల్లధనాన్ని వెలికితీసి ప్రతి ఒక్కరు ఎకౌంట్లో పదిహేను లక్షలు జమ చేస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగాన్ని కల్పించకపోగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ ఉన్న ఉద్యోగులను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీ గురించి అడిగితే నిరుద్యోగ యువత పకోడీలు వేసుకొని బతకాలని బిజెపి కేంద్ర మంత్రులు చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పైబడిన నేటికీ ఒక్క ఉద్యోగం భర్తీ చేయకపోగా ఉన్న ఉద్యోగాలు పీకేసి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో రెండు లక్షల పన్నెండు వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇవి కాకుండా టీచర్ పోస్టులు పోలీస్ డిపార్ట్మెంట్ ఇతర శాఖల్లో మరో లక్ష వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తక్షణమే పోస్టులను భర్తీ చేయాలని ఉద్యోగాలు భర్తీ చేసే వరకు నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ తో కూడిన స్కాలర్షిప్ ప్రభుత్వం అందించాలని కోరారు. మరోసారి యువతను మోసాగించేందుకు బిజెపి కుటమి, వైసీపీ పార్టీలు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ యువత ను మోసగించిన పార్టీలకు ఈ ఎన్నికల్లో నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లంకే సాయి, నగర సహాయ కార్యదర్శిలు నందుకుర్తి వెంకటేశ్వర్లు, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, నగర ఉపాధ్యక్షులు శ్రీరం రవికుమార్, కే కార్తీక్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నన్ను మరలా గెలిపించండి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### - ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ



**కలువాయి, మే 03 (వార్తప్రభ)** : నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఎక్కడికక్కడ ఆయనను గజమాలలతో ఆహ్వానించారు. మళ్లీ నీవే ఎమ్మెల్యే కావాలని ఆయనకు ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి నాకు చాలా గర్వంగా ఉందని, గతంలో రెండు పర్యాయాలు నేను వెంకటగిరి ఎమ్మెల్యేగా ప్రతిపక్ష, అధికారపక్షంలో వెంకటగిరి అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వస్తున్నానని , అదేవిధంగా ఈసారి కూడా నన్ను గెలిపించండి ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆగిన అభివృద్ధిని మరల పరుగులు పెట్టించి వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు అదేవిధంగా ఎన్డీఏ అభ్యర్థులుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు సైకిల్ గుర్తు పైన అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద రావు గారికి కమలం పువ్వు గుర్తుపైన ప్రజలు తమ పవిత్రమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుండి పలువురు కురుగొండ్ల రామకృష్ణ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు పాల్గొని ఎన్డిఏ బలపరిచిన వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ గారికి సైకిల్ గుర్తుపైన అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద రావు గారికి కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సోమయ్య యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు చల్లా రఘురామిరెడ్డి, చల్లా బుజ్జి రెడ్డి, గడ్డం కిషోర్ రెడ్డి, జగదల్ నాయుడు, టిడిపి యువ నాయకులు చల్లా శివారెడ్డి, బిజెపి నాయకులు దండు పెంచలయ్య, పగిడి పెంచల ప్రసాద్, మల్లికార్జున పలువురు టిడిపి, బిజెపి, జనసేన గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### ● వలిగొండ రజక సంఘం కాంగ్రెస్ నాయకులు..



**వలిగొండ:మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కై భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన రజక ఆత్మీయ సమ్మేళనానికి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ రజక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డికి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చిన రజక సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో వలిగొండ రజక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల నరసింహ,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గరిసె రవి, మైసోళ్ల లక్ష్మీ నరసింహ,యాదగిరి,ఎలిమినేటి సురేష్,మైసోళ్ల వెంకటరమణ,మైసోళ్ల ప్రశాంత్,ప్రవీణ్,వడ్డెబోయిన సత్యనారాయణ,సిరికొండ జాంగిర్,సాయిలు,యాదగిరి శంకరయ్య,నరేష్ ,వెంకటేష్, మధు,దినేష్,సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉక్కుర్తి స్వామి



**వలిగొండ:మే 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉక్కుర్తి స్వామిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వెలువర్తి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కుర్తి స్వామి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని,త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించడానికి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే మండల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, వెలువర్తి ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య,మండల నాయకులు గరిసె రవి,బత్తిని లింగయ్య,బోళ్ల శ్రీనివాస్,చిలుకూరి సత్తిరెడ్డి,కాసుల వెంకన్న,బత్తెపు అంజయ్య,మల్లం శ్రీనివాస్,కల్కూరి చంద్రయ్య, బైరు సైదులు గౌడ్,బూడిద ఈదయ్య,పరకాల ముత్యాలు,దుడ్డు రమేష్,ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద బిక్షమయ్య,పిట్టల గణేష్,కాసుల నవీన్,చెవ్వ మధు,ఎడవెల్లి నరసింహ,కల్కూరి హరికృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం.

### -కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 3 (వార్తాప్రభ):**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై చందానగర్ డివిజన్ పరిధిలోని భవాని వీకర్స్ సెక్షన్,వేమన వీకర్స్ సెక్షన్ కాలనీ మరియు పలు కాలనీలలో కాలనీ వాసులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలతో కలిసి చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి మరియు సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా పరిఢవిల్లింది అని,తెలంగాణ రాష్ట్రం ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టినారు అని కార్పొరేటర్ తెలియచేసారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని కార్పొరేటర్ తెలియచేసారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు,బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి విజయం కాంక్షిస్తూ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఇంటింటి ప్రచారం

**శేరిలింగంపల్లి,మే 3 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ నందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో శేరిలింగంపల్లి



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి. రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అలీ,నియోజకవర్గ సీనియర్ నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,జేరిపేటి రామచందర్ రాజు,మిరియాల రాఘవరావు,ఉరిటీ వెంకట్రావు,రఘుపతి రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,మూర్తి,నితిన్ గౌడ్,పృథ్వి రాజ్ రెడ్డి,గౌస్,శరీఫుద్దీన్,కుమార్ యాదవ్,ప్రవీణ్,నందు యాదవ్,మల్లేష్,మహిళలు తన్వీర్ బేగం,శాంత,సంగీత,కవిత,లలిత రాణి తదితరులు పాల్గొన్నారు..

## కనిగిరి సమస్యల ఊసే ఎత్తని జగన్ - డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి మే 3 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి లోని అమరావతి గ్రౌండ్స్ లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. శుక్రవారం కనిగిరిలో జగన్ సిద్ధం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి సమస్యల ఊసే ఎత్తని జగన్, నా దు ప్రతిపక్ష నేతగా కనిగిరి వచ్చినప్పుడు కనిగిరి దయాలసిస్ సెంటర్, అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని అధికారంలో ఉన్న ఐదేళ్లు నెరవేర్చకపోగా తిరిగి ఆహామీని సిద్ధం సభ ఆద్యాంతం లో కనిగిరి ప్రాంత వాసులకు అత్యంత ప్రధానమైన ట్రిబుల్ ఐటీ, నిమ్జ్ ప్రాజెక్టుల ఊసే ఎత్తలేదు.అభివృద్ధి గురించి ఒక్క హామీ ఇవ్వలేదు. కనిగిరిలో రా.. కదలి..రా సభలో రెండు లక్షల ప్రజల సమక్షంలో కనిగిరి అభివృద్ధి పై ఐదు ప్రధాన హామీలు ఇచ్చిన చంద్రబాబు కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## మే 7 న ప్రియాంక గాంధీ రోడ్ షో

### ● రోడ్ షో రూట్ మ్యాప్ పరిశీలించిన బండి రమేష్ తదితర నేతలు

**కూకట్ పల్లి, మే 3 (వార్తాప్రభ)**మల్కాజ్గిరి, చేవెళ్ల పార్లమెంట్



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా 7వ తారీఖున ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి రోడ్ షో లో భాగంగా రూట్ మ్యాప్ ను అంబేడ్కర్ వై జంక్షన్ నుండి గోకుల్ ప్లాట్స్ చౌరస్తాపరిశీలించడానికి వచ్చిన ఏఐసీసీ ప్రతినిధి రోహిత్ చౌదరి, కూకట్ పల్లి కో ఆర్డినేటర్ వినయ్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో పాల్గొన్న, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, సూరజ్ తివారి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉప్పాల హారిక



**పెడన,మే 3 (వార్తాప్రభ) :** ప్రజా దీవెనకార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పెడన మండల పరిధిలోని నంద మూరు గ్రామం జయంతికాలనీ లో ఎన్నికల ప్రచారంనిర్వహించారు. ప్రజా దీవెన కార్యక్రమంలో పాల్గొని గడపగడపను సందర్శిస్తున్న కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉప్పాల రాము మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా సింహాద్రి చంద్రశేఖర్ ను గెలిపి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజులపాటి వాణి బాబు మాజీ ఎంపీపీ బొడ్డు శ్యామలాదేవి నాగలక్ష్మి పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చేది గోరంత దోచేది కొండంత



**నరసాపురం,మే 3 (వార్తాప్రభ) :** వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.జనసేన నాయకులు గంట కృష్ణ, జక్కం చిన్న అన్నారు. శుక్రవారం 19 వ వార్డులో టిడిపి బిజెపి బలపరి చిన ఉమ్మడి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ విజయనీ కాంక్షిస్తు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి అన్నారు. రాష్ట్రంలో మద్యం, ఇసుక మాఫియా కు అంతులేకుండా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చేది గోరంత ప్రజల నుండి దోచేది కొండంతని వారు విమర్శించారు. జిల్లా కేంద్రం భీమవరానికి తరలిపోయిందన్నారు. దీనితో నరసాపురం అభివృద్ధి ఎంతగానో కుంటిపడిందన్నారు. ఎప్పుడో కట్టిన బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, కాటన్ పార్కులకు పైపై మెరుగులు దిద్ది ఇదే అభివృద్ధిని చెప్పుకో వడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, జక్కం శ్రీమన్నారా యణ, సమతం శివ,జక్కం దుర్గారావు, తోట నాని, బెల్లంకొండ నాయుడు, , గాది అది బాబు , టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆశీర్వాదించండి అభివృద్దే లక్ష్యం గ పని చేస్తాము కాగిత శిరీష్



**కృత్తివెన్ను,మే 3 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లో ఎన్నికల ప్రచా రంలో భాగంగా జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన తెలు గుదేశం పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష మండలంలోని నిడమర్రు పంచా యతీలోపార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకుని మేని ఫెస్టోలోని అంశాలను ఓటర్లం దరికి తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ 50 శాతం హామీలు కూడా నెరవేర్చని జగన్ 99 శాతం హామీలు నెరవేర్చాఅనడం రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించినట్లేనని, నెరవేర్చని హామీలు చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని, అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని, నెరవేర్చని హామీలు అన్ని ఉండగా 99% హామీలు ఎలా నెర వేరాయో ఆయన వివరణ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డిని నమ్మేవారి సంఖ్య తగ్గుతూ వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, తమ ఉమ్మడి పార్టీలపై నమ్మకం ఉంచి బాల శౌరిని ఎంపీగా,కృష్ణ ప్రసాద్ ను ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కాగిత శిరీష ఓటర్లను అభ్యర్థించారు.

## నందిగామలో ఉప్పాల రాము సోదరి ఎన్నికల ప్రచారం



**పెడన,మే 3 (వార్తాప్రభ) :** వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము సోదరి అనురాధ గురువారం సాయంత్రం నందిగామ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మరీ ఓట్లు అభ్యర్థించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కలిగే ప్రయోజనాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జన్ను నాగమల్లేశ్వరావు కూడూరు సర్పంచి కాగిత విజయలక్ష్మి పామర్తి సుబ్రహ్మణ్యం యర్రంశెట్టి మహా లక్ష్మయ్య బొడ్డు గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## బాలిక ఆచూకి కనుగొన్న జవహర్ నగర్ పోలీసులు



**జవహర్ నగర్,మే 3 (వార్తాప్రభ) :** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ కు చెందిన గాయత్రి వయస్సు 10 సంవత్సరాలు, ఆమె ఇంటి నుండి తప్పిపోయిందని తెలిసిన అన్ని ప్రదేశాలలో మరియు బంధువుల ఇంట్లో ఆమె కోసం వెతికినా, ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి 10 గంటల్లో తప్పిపోయిన బాలికను గుర్తించారు.

# వైద్య పరిశోధనలకు ముందడుగు



**తిరుపతి,మే 3 (వార్తాప్రభ) :** పశు వైద్య విశ్వవిద్యాలయం నందు వివిధ పరిశోధనల కొరకు శుక్రవారం వివిధ విభాగముల అధిపతులతో పరస్పర చర్చ సమావేశం ఎస్ వి వైద్య కళాశాల, అదనపు వైద్య విద్య సంచాలకులు మరి యు ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఏ. చంద్రశేఖ-రన్ మరియు శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ ఏ. రవి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భ ంగ ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన పశు వైద్య విశ్వవిద్యాలయంతో పరిశోధనలపై పరస్పరం ఒప్పందములు చేసుకోవడం జరిగినది. వైద్య పరిశోధనలో వైద్యులు, వైద్య విద్యార్థులు, మరియు శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంతో పశు వైద్యులు, పశు వైద్య విద్యార్థులలు, మరియు పారామెడికల్ విద్యార్థులు పాత్ర అనే అంశములు మీద చర్చ సమావేశం నిర్వహించారు.వివిధ రకములైన వ్యాధులు సంక్రమణ వలన వైద్యంలోనూ పశు వైద్యంలోనూ జరుగుతున్న కొత్త కొత్త మార్పులను, వైద్యులు, వైద్య విద్యార్థులు తెలుసుకొనుట కొరకు, ఈ పరిశోధన ఒప్పందములు చేసుకోవడం జరిగినదన్నారు. తదుపరి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం రిజిస్టార్ డాక్టర్ ఏ. రవి మాట్లాడుతూ ఇలాంటి ఒప్పందముల వలన వైద్య రంగములో పరిశోధనలు చేయడానికి చాలావరకు వైద్యులకు, పశు వైద్యులకు, వైద్య విద్యార్థులకు, పశు వైద్య విద్యార్థులకు, పారామెడికల్ విద్యార్థు లకు ఇలాంటి పరిశోధన ఒప్పందములు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు.ఇటు ప్రజలకు, జంతువు లకు, మెరుగైన వైద్యం అందించడంలో వీళ్ళ పాత్ర కీలకంగా ఉంటుందని ఈ సందర్భంగా రిజిస్టార్ డాక్టర్ రవి తెలిపారు. ఈ సందర్భంగా పశు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగపతి రామచంద్రయ్య మాట్లాడుతూ ఇలాంటి ఒప్పందము ఆంధ్ర ప్రదేశ్ ఏ ఒక్క వైద్య కళాశాల, పశు వైద్య విశ్వవిద్యాలయము, ఇలాంటి ఒప్పందం ఇంతవరకు చేసుకోలేదు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం, డీన్ డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ శ్రీదేవి, పశు వైద్య కళాశాల అన్ని విభాగాల అధిపతులు, లైబ్రరీన్ డాక్టర్ కుట్టి కుమార్, మరియు ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అకాడమిక్ డాక్టర్ సునీత, డాక్టర్ కిరీటి, డాక్టర్ సత్యనారాయణమూర్తి, డాక్టర్ చలపతి రెడ్డి, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఫహీమ్, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# పలువురునాయకులు టిడిపిలో చేరిక

● కండువా కప్పి ఆహ్వానించిన కొలుసు పార్థసారథి



**చాట్రాయి,మే 3 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలం, తుమ్మగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ, చాట్రాయి మండలం మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ చాట్రాతి రమాకాంత్ బెనర్జీ మరియు 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూతక్కి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈరోజు చేరారు. నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి నూజివీడు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు మండలపు రాజా గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనని విజయవంతం చెయ్యండి

● కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారది



**నూజివీడు,మే 3 (వార్తాప్రభ) :** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నూజివీడు పర్యటనని విజయవంతం చెయ్యాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే కూటమి ఎమ్మెల్యే కొలుసు పార్థసారది అన్నారు. నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటన వివరాలని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు నూజివీడుకి శనివారం మధ్యాహ్నం 3 గంటలకు విచ్చేయనున్నారని పేర్కొన్నారు. పట్టణంలో రోడ్ షో ఎన్నికల ప్రచారం నిర్వహించి మున్సిపల్ ఆఫీస్ సమీపంలోజరిగే సభలో ప్రశాంగిస్తారన్నారు. ఈ నెల 13 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజాకంటక పాలన సాగిస్తున్న వైసిపిని తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నూజివీడులో యాబై ఎకరాలలో విస్తరించి ఉన్న ఆటోనగర్ పరిశ్రమలు లేక వెలవేల పోతుందాన్నారు. పరిశ్రమలను తరిమెయ్యడంలో వైసిపి బ్రాండ్ అంబాసాడర్ గా మారిందన్నారు.అయిదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి అనేది లేదన్నారు. అంతా విద్వంసం, ఆరాచకమేనన్నారు. వైసిపిని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగాఉన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పవరంలో కూటమి ప్రచారం..



**కాకినాడ,మే 3 (వార్తాప్రభ) :** స్థానిక భావ నారాయణపురంలో తెలుగుదేశం - జనసేన - బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం జరిగింది.అభ్యర్థి పంతం నానాజీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కాకినాడ రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు మాజీ శాసనసభ్యులు పిల్లి.సత్యనారాయణమూర్తి అనంతలక్ష్మి మరియు నానాజీ తనయుడు పంతం సందీప్ ఓటర్లను కోరారు.

# ముద్రగడ వెంట నకిలీ కాపులే..

● కూటమికి దళిత, కార్మిక, కాపు, మత్స్యకార సంఘాల మద్దతు ● టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికే అధికారం



**కాకినాడ,మే 3 (వార్తాప్రభ) :** కాకినాడను దోపిడీదారుల నుండి కాపాడుకోవాలని దీనికి తమ మద్దతు ఉంటుందని అందువల్ల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని కోరుతున్నట్లు దళిత, కాపు, కార్మిక, మత్స్యకార సంఘాలకు చెందిన పలువురు నేతలు పేర్కొన్నారు. కాకినాడను దోపిడి దారుల బారి నుండి రక్షించేందుకు అందరూ ఏకమై వారిని తరిమికొట్టాలంటూ పిలుపునిచ్చారు. శుక్రవారం కాకినాడలోని ఓ ప్రైవేటు హోటల్లో జనసేన పార్టీకి చెందిన వివిధ విభాగాలకు చెందిన నాయకులు విడివిడిగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఈ సమావేశ ఉద్దేశాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాకినాడ పార్లమెంటు పార్టీ ఇంచార్జి బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నేతలు, మెగాస్టార్ చిరంజీవి, జనసేనాని పవన్ కుటుంబ సభ్యులపై ఎన్నో రకాలుగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలను తాము, పవన్ మరిచిపోలేదన్నారు. ద్వారంపూడి అక్రమాలను ఎండగట్టి అతను ఓటమికి కృషి చేస్తామని చెప్పారు. ద్వారంపూడి అక్రమాలు ఒక్కొక్కటి బయటికి త్వరలో ప్రజలకు తెలియజేస్తామని అందువల్ల పవన్ ఆశయాన్ని అందరూ గెలిపించాలని కోరారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడితో పాటు రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. లారీ అసోసియేషన్ జిల్లా మాజీ నాయకుడు దుగ్గన బాబ్జి మాట్లాడుతూ తాము 2019లో ద్వారంపూడి విజయానిని కోరుతూ 72 సంఘాలతో సమావేశం నిర్వహించామని, అతని తీరు వల్ల కాకినాడలో సంఘాలను విడదీసి ట్రాన్స్పోర్ట్ రంగానికి తీవ్ర నష్టం కలిగించారన్నారు. లారీలకు ఓనర్లుగా ఉన్న వాళ్ళు వాటిని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటీలో వనమాడి, పార్లమెంటుకు తంగెళ్లను గెలిపించుకోవాలని బాబ్జి కోరారు. జనసేన మత్స్యకార విభాగం జిల్లా అధ్యక్షుడు మల్లాడి రాజు మాట్లాడుతూ కాకినాడలో ఎమ్మెల్యే ద్వారంపూడి మత్స్యకారులను అవమానపరిచే రీతిలో వ్యాఖ్యలు చేసినా దానిపై సరైన వివరణ ఇవ్వకపోవడంతో ద్వారంపూడిని ఓడించేందుకు మత్స్యకారులంతా విశేష కృషి చేస్తామన్నారు. జనసేన నాయకులు దాసరి కిరణ్ మాట్లాడుతూ కాకినాడ జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తన ప్రచారంలో దూసుకుపోతున్నారని అతనిపై కావాలనే దుష్ప్రచారం చేసేందుకు ద్వారంపూడి, సునీల్ ప్రయత్నం చేసినా వాటిని ఓటర్లు పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కార్మిక నేత టీవి రామారావు మాట్లాడుతూ కాకినాడ పోర్టులో ఎన్నో అక్రమాలు చేస్తున్నారని టన్నుకు రెండు రూపాయలు చొప్పున వసూలు చేస్తూ ఈ అక్రమ సొమ్ము ద్వారంపూడి ఖాతాలో చేరుతుందన్నారు. బీజేపీ నాయకుడు కొక్కిలిగడ్డ గంగరాజు మాట్లాడుతూ కాకినాడ పోర్టులో అక్రమ వసూలు ద్వారంపూడి చేస్తున్నడని అడిగితే తమపై కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు సరఫరా జరుగుతుంటే తాను అడ్డుకుంటే కేసులు పెట్టి వేధిస్తున్నట్లు గంగరాజు పేర్కొన్నారు. మాదిగ మహాజన సంఘం సభ్యులు వల్లూరు సత్తిబాబు మాట్లాడుతూ దళితులకు వైసీపీ ఎన్నో పథకాలు రద్దు చేసిందని, అంబేద్కర్ విదేశీ విద్య విధానం పేరు మార్చేసేసిందని, దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును ఎమ్మెల్సీగా కొనసాగించడం తమ జాతికి ఎంతో బాధిస్తుందన్నారు. రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ రంగారావు మాట్లాడుతూ జనసేనను అందరూ ఆదరించాలని అందుకు అనుగుణంగా పవన్ రాష్ట్ర ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. ముద్రగద్ర జనసేనానిపై చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన కుమార్తె ఖండించడం శు భ పరిణామన్నారు. తన తండ్రిని వైసీపీ వారు వాడుకుంటున్నారంటూ ఆమె చెప్పినదని ఇప్పటికైనా ముద్రగడ తన బుద్ధని మార్చుకోవాలన్నారు. ముద్రగడ వెంట వైసీపీకి చెందిన నకిలీ కాపులే ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ,జనసేన, బీజేపీ కూటమికి చెందిన అభ్యర్థులను గెలిపించాలంటూ తాము రాధా రంగ మిత్రమండలి తరఫున ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పలు సంఘాలకు చెందిన జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్నతోనే పేద, మధ్య తరగతి వర్గాల భవిష్యత్తుకు భరోసా

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,మే 3 (వార్తాప్రభ) :** నిరుపేదల జీవన ప్రమాణాలు పెంచడమే అసలైన అభివృద్ధి అని నమ్మి.. సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలం పల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 28వ డివిజన్ లో శుక్రవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ము-ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగదు బదిలీలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చంద్రబాబు పేదలు, మహిళల ఆర్థికాభివృద్ధి గూర్చి ఏనాడూ ఆలోచించలేదని విమర్శించారు. కానీ సంక్షేమ పథకాలను అసామాన్యంగా అమలు చేస్తూ ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాల మీద సంక్షేమ పథకాలు అందేవని, కానీ నేడు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందేలా సీఎం జగన్ చేశారని వెల్లడించారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం.. ఇలా ప్రతీ అంశంలోనూ జగనన్న ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

**అగ్రవర్ణ పేదలకు ఆర్థిక చేయూత..** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని పథకాలనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరిచారని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర అగ్రవర్ణ సామాజికవర్గాల్లోని పేద మహిళలకు కూడా మేలుచేయాలన్న సత్సంకల్పంతో ఈబీసీ నేస్తం పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. రెండో విడత ద్వారా సెంట్రల్లో 2,593 మందికి రూ. 3.65 కోట్ల లబ్ధి చేకూర్చగా.. తొలి విడతలో 1,947 మంది ఖాతాలలో రూ. 2 కోట్ల 92 లక్షల 5 వేలు జమ చేసినట్లు చెప్పారు. మొత్తంగా రూ. 6.81 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని అక్కచెల్లెమ్మలను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ఐదేళ్లలో అక్షరాల రూ. 23.11 కోట్ల సంక్షేమం..** మహిళా సంక్షేమం కోసం మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలు కావడం లేదని మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా డివిజన్లో ప్రతి నెలా 922 మందికి ఇంటి వద్దకే ఠంచన్ గా పింఛన్ అందజేయడం జరుగుతోందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 857 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 2.64 కోట్లు., అమ్మఒడి పథకం ద్వారా 867 మంది తల్లులకు రూ. 2.66 కోట్లు., చేదోడు ద్వారా 71 మందికి రూ. 14.90 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 139 మందికి రూ. 35.10 లక్షలు., జగనన్న విద్యాదీవెన ద్వారా 570 మందికి రూ. 2.04 కోట్లు., వసతి దీవెన ద్వారా 525 మందికి రూ. 62 లక్షలు., కాపు నేస్తం ద్వారా 60 మందికి రూ.18.90 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 1,105 మందికి రూ. 32.50 లక్షలు., వైఎస్సార్ చేయూత ద్వారా 303 మందికి రూ. 1.30 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు తెలిపారు.

**జగనన్న సురక్ష నభూతో నభవిష్యత్..** ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయమని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 46 లక్షల మంది ఇళ్లను 2.60 లక్షల మంది వాలంటీర్లు., 1.5 లక్షల మంది సచివాలయ సిబ్బంది., 3 వేల మంది మండల స్థాయి అధికారులు సర్వేచేసి.. 93.57 లక్షల మందికి కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, ఫ్యామిలీ మెంబర్ సహా 11 రకాల సర్టిఫికెట్లు రూపాయి ఖర్చు లేకుండా అందించారని పేర్కొన్నారు. దేశచరిత్రలో ఈ స్థాయిలో సమస్యలు పరిష్కరించి.. సర్టిఫికెట్లు జారీచేసిన దాఖలాలు లేవని మల్లాది విష్ణు అన్నారు. మూడు సార్లు అధికారంలో ఉండి.. ఇటువంటి ఏ ఒక్క మంచి కార్యక్రమాన్ని అయినా చంద్రబాబు చేపట్టారా..? సమాధానం చెప్పాలన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి 1,03,399 కుటుంబాలను వాలంటీర్లు సర్వే చేసి.. 36,367 మందికి పలు రకాల సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధికి జగనన్న సురక్ష ఒక నిదర్శనమని తెలియజేశారు.

**గడప గడపకూ వెళ్లే ధైర్యం చంద్రబాబుకు ఉందా..? ..** టీడీపీ హయాంలో ప్రజలకు ఇంత మేలు చేశామని గడప గడపకూ వెళ్లి చెప్పే ధైర్యం చంద్రబాబుకు, తెలుగుదేశం నేతలకు ఉందా..? అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. ఎంతసేపూ ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ము-ఖ్యమంత్రిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇంత జవాబుదారీతనంగా ప్రజల ముందుకు వెళ్లి చెప్పిన సంఘటన గతంలో ఎప్పుడూ లేదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను మాయం చేసిందని.. కానీ మేనిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్తున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మల్లాది విష్ణు అన్నారు. ప్రతీ కుటుంబానికి జగనన్న ప్రభుత్వం ఏ విధంగా సహాయపడిందో ఇంటింటికి వెళ్లి చెబుతున్నామని.. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన 600 వాగ్దానాలపై మాట్లాడే ధైర్యం పచ్చ చొక్కాలకు ఉందా..? సమాధానం చెప్పాలన్నారు. 2014-19 మధ్య నగర ప్రజల కనీస అవసరాలను తీర్చడంలోనూ ఘోరంగా వైఫల్యం చెందిన తెలుగుదేశం నేతలకు.. ప్రజలను ఓట్లను అభ్యర్థించే నైతిక అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. కానీ ఈ ప్రభుత్వంలో సెంట్రల్లోని 96 సచివాలయాల పరిధిలో సగటున రూ. 3 నుంచి 5 కోట్ల సంక్షేమాన్ని ప్రతి ఒక్క సచివాలయంలో అందజేసినట్లు తెలిపారు. అటువంటి సంక్షేమ సారథి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 33వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, నాయకులు కనపర్తి కొండా, గండూరి మహేష్, అఫ్రోజ్, బాబ్జి, యక్కల మారుతి, దత్తు, వెంకట్రావు, రిజ్వాన్, చిన్నారావు, స్వామి, దుర్గాప్రసాద్, పోలినాయుడు, మోహన్, శ్రీ-ను, ఆర్కే, రాజారత్నం, ప్రేమ్, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బుడమేరు లో ఇసుక బొక్కేస్తున్న "కాల నాగు"

● వెల్వడం తూర్పు చెరువు పక్కన బుడమేరు నుంచి ఇసుక అక్రమ రవాణా ● నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న కాల నాగు ● పట్టించుకోని ఎస్ ఈ బి, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు






ఇసుక అక్రమార్కులకు బుడమేరు వాగు వరంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా బుడమేరు వాగు ను విచ్చలవిడిగా తోడేస్తున్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం వెల్వడం గ్రామంలోని తూర్పు చెరువు పక్కనున్న బుడమేరు వాగులో కాల నాగు చొరబడి ఇసుక బొక్కేస్తుంది.అదేమని ప్రశ్నించిన వారిపై ఆ కాల నాగు బుసలు కొడుతోంది.ఇసుక బొక్కేస్తున్న ఈ 'కాల నాగు'ను ఎస్ఈబి, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టుకోవడంలేద ని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులెవరూ పట్టించుకోక పోవడం తో కాల నాగు కు బుడమేరు వాగులో టన్నులకొద్దీ ఇసుక ను బొక్కేస్తున్నాడు.

**మైలవరం,మే 3 (వార్తాప్రభ) :** వెల్వడం అడ్డరోడ్డు వద్ద తూర్పు చెరువు పక్కనున్న బుడమేరు వాగు నుంచి కాల నాగు నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటు ది. ఎలాంటి అనుమతులు లేకుండా బుడమేరు వాగు నుంచి ఇసుక ట్రాక్టర్లు పట్టపగలే యథేచ్ఛగా రోడ్లపై తిరుగుతు న్నా పట్టించుకోవడంలేదంటే అధికారులు అండదండలతోనే ఇసుక అక్రమరవాణా జరుగుతున్నదని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న బుడమేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నా రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శ లు వెలువెత్తుతున్నాయి.బుడమేరు నుంచి ప్రతి రోజు టన్నుల కొద్దీ ఇసుక తరలి పోతుంటే రెవెన్యూ,పోలీస్,ఎస్ ఈబి, ఇరిగేషన్ అధికారులు ఇంత వరకు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇసుక అక్రమ రవాణాచేస్తే కఠిన చర్య లు తప్పవని అధికారులు చెప్పే మాట లు పేలని తుటాలుగానే మిగిలిపోతు న్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని కాల నాగు ట్రాక్టర్ ట్రక్కు బుడమేరు ఇసుక రూ.3500 నుంచి రూ.4 వేల వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.వెల్వడం కాల నాగు కు బుడమేరు పరివాహక ప్రాంతం ఇసుక అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.ఇసుక అక్రమ రవాణాలను అడ్డుకోవడంలో స్థానిక అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి వ్యవహరి స్తుందని ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న కాల నాగు కు కళ్లెం వేయాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు.

# నియోజకవర్గ, కొల్లేరు అభివృద్ధి కోసం మంచి వ్యక్తి కామినేని గెలిపించండి

● జనసేన అధినేత పవన్ కళ్యాణ్.




**కైకలూరు,మే 3 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే దూలంనాగేశ్వరావు, ఏమ్మెల్యే కొడుక్కి చెపుతున్న మీ అవినీతి కొండను బద్దలు కొడతా, దూల ఎక్కి కొట్టుకుంటున్న దూలం కావాలా,మంచి మనిషి కామినేని శ్రీనివాస్ కావాలా మీరే మంచి ఆలోచన చేయండి అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కైకలూరు నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ రోజు కైకలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఆహ్వానం మేరకు కైకలూరు పట్టణంలోని తాలూకా సెంటర్ లో జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు అని కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ భారీ బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ వైసిపి ఎమ్మెల్యే కి, వారి కొడుకలకి మనం బయపడావలసిన పని లేదుఅని, దశబ్ద కాలం నుంచి మీ కోసం రాజకీయాలలో అనేక అవమానాలు భరించానని, ఇప్పుడు కూడా మీ అందరి భవిష్యత్తు కోసం రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో నరేంద్ర మోడీ తో కలిసి కూటమి ఏర్పాటు చేశా అన్నారు.నాకు ఏమి కావాకంటే మీ భవిష్యత్తు బంగారూమాయం కావాలని, ఈ దొంగల ముఠా నుంచి మీమల్ని కాపాడుకోవాలని, ఈ జగన్ ఒక్క సంవత్సరానికి రంగులు వేయడానికి, రంగులు తీయడానికి, సొంత పేపర్ టీవీ లలో యాడ్స్ కోసం 3000 వేల కోట్ల రూపాయలు ప్రజల కష్టాన్ని దోచేస్తున్నాడన్నారు, కైకలూరు నియోజకవర్గంలో ఈ ఎమ్మెల్యే కొడుకు చేసిన అవినీతి, అక్రమాలు, ఎన్డీఏ ప్రభుత్వం రాగానే బయటకు తీసి వారికీ బుద్ది చెపుతామన్నారు. ముఖ్యంగా కొల్లేరు సమస్య పరిష్కారం చేయాలంటే ఒక్క రాష్ట్ర అనుమతి చాలదు, అందుకే ఇక్కడ కేంద్ర ప్రభుత్వం తరుపున కామినేని శ్రీనివాస్ ని ఎన్నికలల్లో నుంచోబెట్టా అన్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉదావనం సమస్య చెప్పగానే ఆ సమస్య పైన అధ్యానం చేసి పరిష్కార మార్గం చూపించారన్నారు. అదేవిదంగా భవన నిర్మాణ కార్మికులు కోసం మన ఎన్డీఏ కూటమి రాగానే, ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, ఈ నియోజకవర్గంలో కొల్లేరు సమస్య పరిష్కారం చేస్తా అన్నారు.కలిదిండి మండలంలో ఒక్క అగ్నిమాపక కేంద్రం, రైతు బజారు, ముదినేపల్లి మండలంలో రైతుల ధాన్యం గోడమ్స్, డిగ్రీ కాలేజీ, ఈఎస్ఐ హాస్పిటల్, గరిసిపూడి అందర్ టెన్నల్ పైన రెగ్యులేటర్ నిర్మాణం, ముఖ్యంగా కొల్లేరు గ్రామాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వం నిధులతో స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తాం అన్నారు., ఈ జగన్ ఇసుక, మట్టి దోచేస్తాడు, ఇప్పుడు ల్యాండ్ గ్రాఫిక్ యాక్ట్ ద్వారా మీ భూములు కూడా లాగేసుకుంటున్నాడు, జగన్ కైకలూరు నుంచి చెపుతున్న నీ అవినీతి కొట్టలు బద్ధలుకొడతాం, రాష్ట్రంలో అక్కచెల్లమ్మలకు భద్రత లేదు, కార్మికులుకు ఉపాధి లేదు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు లేవు, మద్యం మాత్రం నిషేదిస్తాను అని, సొంత కల్తీ మద్యం ప్రజలకు ఇచ్చి వారి కష్టాన్ని దోచుకుంటున్నా డన్నారు. అందుకే మనం ఏకంగా ఉండాలని,, భవిష్యత్తులో మీ జీవి తాలు బాగుండాలి అంటే కైకలూరు నియోజకవర్గంలో అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా కామినేని శ్రీనివాస్ ని,పార్లమెంట్ అభ్యర్థిగా తెలుగుదేశం పుట్టా మహేష్ యాదవ్ ని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, వీరామహిళలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.. కాంగ్రెస్ కు ఓటేయండి. - బొడ్డు నోబుల్.

**కైకలూరు,మే 3 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవం-గం, కైకలూరు మండలం, ఆచవరం పంచాయతీ ఆనందరావు పేట గ్రామంలో విజయీభవ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామం మొత్తం వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలోని ప్రతి కుటుంబం మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ గ్రామంలో ఒక్క తాటాకు ఇల్లు లేకుండా, పక్కా ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామస్థుల సమక్షంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకరో ఇద్దరో కాదు గ్రామం మొత్తం ఆయన వెంట నడిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కైకలూరు నియోజకవర్గం సిపిఎం పార్టీకి నాయకులు, కార్యకర్తలు బొడ్డు నోబుల్ అభిమానులు పాల్గొన్నారు.



# 16వ వార్డులో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన - అంగడాల వెంకటేశ్వరరావు



**గుడివాడ,మే 3 (వార్తాప్రభ) :** 16వ వార్డులో టిడిపి కార్యాలయాన్ని టిడిపి నాయకుడు అంగడాల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిడిపి విజయాన్ని ఎవరు అపలేరన్నారు. ముఖ్యంగా బిసిలు, టిడిపికి కంచుకోటగా నిలబడి గుడివాడ అభ్యర్థి వెనిగండ్ల రాము, జనసేన పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిలకు సైకిల్, గాజు గ్లాసు గుర్తులపై ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణా మహిళాధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు ముళ్ళపూడి రమేష్, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపును ఏ శక్తి అపలేదు - మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి



**గుడివాడ,మే 3 (వార్తాప్రభ) :** టిడిపి విజయం ప్రజలు ఎపుడో నిర్ణయించడం జరిగిందని, దానిని ఏ శక్తి అపలేదని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక 4, 13 వర్డ్‌లో కుటమి అభ్యర్థులు వెనిగండ్ల రాము, వల్లభనేని బాలశౌరిల గుర్తులైనా సైకిల్, గ్లాస్ గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ యలవర్తి ప్రచారం నిర్వహించారు. కుటమి నాయకులు కనకంబరం, మేరుగు మోజెస్, బలసాని భవానిశంకర్, సిరిపురపు తులసిరాణి, కొడాలి వేణు, కొడాలి బాలు, కొడాలి అనిల్, వాసు, చింత రాధాకృష్ణ, సత్యవతి, రాజు, మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, జి.కళ్యాణి, కనకదుర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెడనలో టిడిపి జనసేన బైక్ ర్యాలీ



**పెడన,మే 3 (వార్తాప్రభ) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన పట్టణంలో గురువారం నాడు టిడిపి జనసేన పార్టీలు బైక్ ర్యాలీ నిర్వహించాయి.బందరు పార్లమెంటుకు తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పెడన నియోజకవర్గం జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. కాగిత కృష్ణ ప్రసాద్ వల్లభనేని బాలశౌరి లకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ పెడన మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను )జనసేన నియోజకవర్గ పరిశీలకులు పార్వతి నాయుడు పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్ తెలుగుదేశం - జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండబాబును , ఉదయ్ శ్రీనివాస్ లను గెలిపించండి:మల్లాడి రాజేంద్రప్రసాద్

● బిసీ డిక్లరేషన్ పై అవగాహన



**కాకినాడ,మే 3 (వార్తాప్రభ) :** ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ (గ్లాసు)వనమాడి కొండబాబు (సైకిల్ గుర్తు)పై ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జనసేన కాకినాడ పార్లమెంటు ఎన్నికల కమిటీ సభ్యులు మల్లాడి రాజేంద్రప్రసాద్ కోరారు.రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం 23వ డివిజన్ లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు ,బిసీ డిక్లరేషన్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ సిటీ అభ్యర్థి వనమాడి కొండబాబు లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ తెదేపా వీరెళ్ళి ఏసు ,పూర్ణ,నులుకుర్తి సాయి , కోటిపల్లి ఏసు,జోగారపు ప్రసాద్ , జోగారపు వెంకట లక్ష్మి , పుణ్యమంతుల సత్య ,మణి , మరియమ్మ ,తదితరులు పాల్గొన్నారు .

# కోలంకలో వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం



**కాజులూరు,మే 3 (వార్తాప్రభ) :** కోలంకలో శుక్రవారం సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం చేపట్టారు.సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజు గ్రామస్తులతో కలిసి స-ుభాష్ కు ఘన స్వాగతం పలికారు.సుభాష్ నాయకులు , కార్యకర్తలతో కలిసి గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి మ్యానిఫెస్టో కరపత్రాలను కుటుంబీకులకు అందిస్తున్నారు . తమ అమూల్యమైన ఓటును సైకిలు గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని నమస్కరిస్తూ అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలోను టి డి పి , జన సేన , బి జె పి అభిమానులే ఉన్నారని , అందరి నోట ఒకటే మాట వినిపిస్తోందని , అదే రాక్షస రాజ్యం పోవాలి, ఉమ్మడి కూటమి రావాలని ప్రజలు అందరూ కోరుకుంటున్నారన్నారు . గ్రామానికి చెందిన బూరెల పెద్ద కాపు ప్రచారంలో పాల్గొన్న నాయకులకు , కార్యకర్తలు , అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుబ్బల సూర్య చంద్ర ప్రసాద్ ( సూరిబాబు ) ,శీలం నాగేశ్వరరావు , జానా ప్రసాద్ , బొండా వెంకన్న,బొండా వెంకటేశ్వర రావు ,బొండా కృష్ణ , చల్లా సుబ్రహ్మణ్యం ( బాబూరావు) , కంబాల వీరబాబు,రాయుడు భాస్కర రావు, రాయుడు గోవిందరావు , వినకోటి కిరణ్ కుమార్ ,పినిపే సందీప్ కుమార్ , తంపర సూర్యనారాయణ, ప్రమిదల శ్రీను , లంక మనసయ్య , నామా వెంకన్న , నామా సూరిబాబు,గణపతి రెడ్డి సత్యనారాయణ, కంబాల సత్యనారాయణ, మారెళ్ళ నరసింహ మూర్తి , దంతులూరి సోమ రాజు, బూరెల త్రినాథ్,జన సైనికులు, టి డి పి , బి జె పి నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థకు గురైన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

● మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ కి తరలింపు ● ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని, రామాలయంలో పూజలు, చర్చిలో, మసీదులో ప్రార్థనలు




**కైకలూరు,మే 3 (వార్తాప్రభ) :** కైకలూరు వైసీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు అస్వస్థతకు గురయ్యారు. మూడ్రోజులుగా ఎండలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో అస్వస్థతకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం వారు ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలి వైద్యులు తెలిపారు. ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని వైసిపి కార్యకర్తలు వారి అభిమానులు మసీదు, దేవాలయం, చర్చిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చంద్రబాబు పాలనలో ఉద్యోగులకు స్వర్ణయుగం

● ఆనాడు రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ వున్న తెలంగాణతో సమానంగా ఫిట్ మెంట్ ఇచ్చారలి ● వైసీపీ పాలనలో పెరిగిన ధరలతో పోలిస్తే జీతాల పెంపు లేదు - కోతలే ● ఉద్యోగ, ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించాల్సిన సమయం వచ్చింది ● ఎన్నికల ప్రచారంలో గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పిలుపు




**హనుమాన్ జంక్షన్, మే 3 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఈరోజు సాయంత్రం ఆయన బాపులపాడు మండలం కె. సీతారామపురం, కొయ్యూరు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న యార్లగడ్డ వెంకట్రావుకు అడుగడుగున గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు, పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణంగా టిడిపి - జనసేన సంయుక్త మ్యానిఫెస్టో నిలిచిందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ఉద్యోగులకు స్వర్ణయుగంలా ఉండేదని, ఆనాడు రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ప్రారంబించినా ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్దన్నగా 43 శాతం పీఆర్సీ అమలు చేశారని, రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ. 3, 610 కోట్ల భారాన్ని మోయడానికి వెనుకాడకుండా చంద్రబాబు మానవత్వంతో వ్యవహరించారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుంచి 60 ఏళ్లకు పెంచి ఆపద్బాంధవుడిగా మారారని అన్నారు. వైసీపీ పాలనలో ఉద్యోగుల ఫిట్ మెంట్ 43 శాతం నుంచి 27 శాతానికి కోత విదించారని, పెరిగిన ధరలతో పోలిస్తే జీతాల పెంపు లేదనీ, సి.పి.యస్ హామీపై మాటతప్పి మడమ తిప్పారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇసుకను అందుబాటులో లేకుండా చేసి నిర్మాణ రంగం పై ఆధారపడి బ్రతుకుతున్న సుమారు 40 లక్షల మంది కార్మికులకు పనిలేకుండా, సరైన ఆదాయ మార్గాలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈసారైనా విజ్ఞతతో ఆలోచించాల్సిన సమయం వచ్చిందని, ప్రజలపై భారం మోపుతూ, కార్మిక హక్కులను హరిస్తున్న వైసీపీని చిత్తు చిత్తు గా ఓడించాల్సిన భాధ్యత ఆయా వర్గాలపై ఉందని అన్నారు. తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్థానంలో నిలిపే దిశగా ఉందని దీనిని అమలు చేసే శక్తి, సామర్థ్యాలు కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. పేద ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో ఉన్నానని, ప్రజలందరూ మొదటి ఓటును గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్, దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, తూమాటి సాంబశివరావు, కొల్లి సత్యన్నారాయణ, కొల్లి రాంబాబు, వెలగా రాంబాబు, వడ్డీ నాగేశ్వరరావు, చెన్నుబోయిన నాగరాజు, ప్రొద్దుటూరు గంగరాజు, అచ్చన వెంకటేశ్వరరావు, తోట మురళీధర్, చెన్నుబోయిన సాంబశివరావు, చౌటుపల్లి చిరంజీవి, చౌటుపల్లి భాగ్యరాజు, అజయ్, బల్లా జగదీష్, కంచనపల్లి రామారావు, అప్పలరాజు, రామ్ ప్రసాద్, కర్రా ప్రసాద్ పాల్, చంద్రమౌళి, ఎనికేపల్లి రామారావు, ఎనికేపల్లి శ్రీనివాసరావు, చెన్నుబోయిన కామేశ్వరరావు, వంపుగాని చిన్ని, యనమదల సుధాకర్, తుమ్మల ఉదయ్, వడ్లమూడి మూర్తి, తుమ్మల మధు, లావేటి వెంకటేశ్వరరావు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం సేవకులమే

● గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు

**విస్సన్నపేట,మే 3 (వార్తాప్రభ) :** పారిశుద్ధ్యం తాగునీరు వీధిలైట్లు తదితర సేవలను అందించేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో సేవకులుగానే ఉంటామని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరావు అన్నారు. మండువేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సమృద్ధిగా వీధి కుళాయిల ద్వారా గడపగడపకు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188